303647

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ౫౫౫ విజయవాడ బుధవారం 10—11—1971 Regd. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 216 6 పుటలు 15 పైసలు

బంగ్లాశరణార్థులతో సంరాష్ట్రంలో రు.3కోట్ల కొత్తపన్నులు విధింపు

అసెంబ్లీలో బిల్లు ప్రతిపాదించే అవకాశం

సినిమా టిక్కెట్లు, బస్ టిక్కెట్లపై అదనంగా పది పైసలు

వసూలు: వాహనాలపై పన్ను 10శాతం పెంపుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 9:

బంగ్లాదేశ్ కాందిశీకుల సహాయార్థం కేంద్రప్రభుత్వం సూచించిన పన్నులను ఆర్డినెన్స్ ద్వారా గాక, రాష్ట్ర శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడం ద్వారానే అమలుపర్చాలని రాష్ట్రప్రభుత్వం యిప్పుడు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

ఈ నెల 18వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ బిల్లు ముసాయిదా చర్చకు వచ్చే అవకాశం కనిపిస్తున్నది. కేంద్రం రాష్ట్రాలకు సూచించిన పన్నులలో వినోదపు పన్ను ఒకటి. వినోదపుపన్ను చట్టంక్రింద అన్ని రకాల టిక్కెట్లపైన పది పైసలు చొప్పున వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని చెబుతున్నారు. బస్సుప్రయాణికుల విషయంలో దూర ప్రయాణాలు చేసే వారి టిక్కెట్లనూ పది పైసల చొప్పున వసూలు చెయ్యాలనే సూచన వున్నది. రాజధాని నగరంలో తక్కువ దూరం ప్రయాణికులకు యిది వర్తించదు. అలాగే స్వంతకార్లు, స్కూటర్లుగల వారుకట్టే పన్నును పదిశాతం పెంచాలనే సూచన వున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో జరిగే క్రయ విక్రయాల ప్రతి వ్యవహారంలోను చెల్లించిన ద్రవ్యం మొత్తంలోనికి టీటీ యివ్వాలనీ ఆ టీటీపై పది పైసల స్టాంపు అంటించాలని కూడా సూచన వున్నట్లు తెలుస్తున్నది.

అన్ని రాష్ట్రాలకు కలిపి 35 కోట్ల రూపాయల వరకు పన్నులు వసూలు చేయవలసి వుంటుందని, కేంద్రం సూచించినందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు రెండున్నర కోట్ల నుంచి మూడు కోట్ల రూపాయల వరకు పైన సూచించినవాటిలో కొన్ని కొత్త పన్నులు విధించవచ్చునని తెలుస్తున్నది.

—:o:—



"హార్‌మినారిని ఏ దేశమో తరలించేయక ముందే చూసొద్దామండి!"

నేడేశ్రీమతిగాంధి బాన్ రాక

బాన్, నవంబరు 9: నవంబరు 10 నుంచి 12 వరకు భారత ప్రధాని శ్రీమతి యిందిరాగాంధి పశ్చిమజర్మనీలో జరిపే పర్యటన సందర్భంలో చాన్సలర్ విల్లీబ్రాంట్‌తో మూడుసార్లు సమావేశం జరుపుతారు.

శ్రీమతి గాంధి రేవు ఫ్రాన్స్ నుంచి ఇక్కడకు వచ్చినప్పుడు ఆమెకు శ్రీ బ్రాంట్ స్వాగతం చెబుతారు. మళ్లా ఆమె శ్రీ బ్రాంట్‌ను గురువారం, శుక్రవారం కూడా కలుసుకొంటారు.

భారత ప్రధాని జర్మనీ విదేశాంగ మంత్రి వాల్టర్‌స్కీల్, ఆర్థికమంత్రి కర్ల్‌స్కిల్లర్‌తో కూడా సమావేశం జరుపుతారు. అధ్యక్షుడు గస్టావ్ హెనిమన్‌ను కూడా కలుసుకుంటారు.

ఉపఖండంలో సరిణామాలను గురించి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న 90లక్షల మంది తూర్పు బెంగాల్ శరణార్థుల పరిస్థితిని గురించి వీరు చర్చలు జరుపుతారు.

బాన్ రాజకీయ విధానం, తూర్పుజర్మనీతో సంబంధాల మెరుగుదలకు అది చేసే ప్రయత్నాలు కూడా ఈ చర్చలలో ప్రస్తావనకు రావచ్చు.

తూర్పుజర్మనీని భారత్ గుర్తించకపోవడం పట్ల పశ్చిమజర్మనీ ప్రభుత్వం కృతజ్ఞతా భావంతోవున్నది. ఉభయ జర్మనీలమధ్య సంప్రదింపులు పూర్తి అయేవరకు ఈ పరిస్థితి ఇలా కొనసాగాలని ఇక్కడ అధికార వర్గాలవారు ఆశిస్తున్నారు.

భారత్—జర్మనీ చర్చలలో ఆర్థిక రంగానికి గురించిన అంశాలు కూడా ప్రస్తావనకు రాగలవు. అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం విషయంలో బాన్ భారత్‌కు గట్టి మద్దతు ఇస్తున్నది. అమెరికా, ప్రపంచ బ్యాంకుల తర్వాత భారత్‌కు ఎక్కువ సహాయం అందజేస్తున్నది పశ్చిమ జర్మనీ దేశమే.

పశ్చిమజర్మనీ ఇంతవరకు భారత అభివృద్ధి కార్యక్రమాలకుగాను 450 కోట్లమార్కులు సహాయం చేసింది. పశ్చిమజర్మనీ విదేశాలకు అందజేసిన మొత్తం సహాయంలో ఇది మూడింట ఒకవంతు.

వాణిజ్యరంగంలో మాత్రం సంబంధాలు అంత బాగాలేవని భారత్ భావిస్తున్నది. అయితే పశ్చిమ జర్మనీతో వాణిజ్యంలో భారత్‌లోటు పరిస్థితిలోనే వున్నది.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి 8వ తేదీ ఉదయం విశాఖపట్నం వెడుతూ హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగినప్పుడు గవర్నరు ఖండూభాయ్ దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తదితరు ప్రముఖులు వారికి స్వాగతం యిచ్చారు.

బోనస్ పథకం

శ్రీ ఖాదిల్కర్ వివరణ

(2వ కాలం తరువాయి)

వారి సమస్యలను వెంటనే పరిష్కృతం చేసుకోవాలని ఆయన అన్నారు.

బోనస్ పథకాన్ని అమలు చేసేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా పరిశ్రమల యజమానులకు సహాయపడి కృషి చేస్తుందని ఆయన అన్నారు.

పెరుగుతున్న ధరవరల నుండి, జీతంమీద, కూలీలమీద ఆధారపడి ఉద్యోగాలకు, కార్మికులకు రక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ఒకదానిని ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర కార్మిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రభుత్వరంగ సంస్థలలో కార్మిక సంఘాల మధ్య నున్న తగవులను యజమానులు ఆసరాగా తీసుకుని కార్మికుల న్యాయమైన కోర్కెలను తృణీకరిస్తున్నారని ఆరోపించారు. ఇదివరలో ప్రభుత్వం తలపెట్టిన పరిశ్రమల కార్మికుల సంబంధాల బిల్లును త్వరగా అమలులోకి తెచ్చేందుకు వీలుగా భారత జాతీయ కార్మిక కాంగ్రెసు ఒక ఉద్యమానికి పిలుపు ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వము ఆ బిల్లును త్వరగా ప్రవేశపెట్టాలని తమ కోరిక అని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగసంస్థల యాజమాన్యవర్గంలో ప్రభుత్వ సీనియర్ అధికారులను నియమించినందువల్ల ప్రభుత్వరంగం సంస్థల పరిస్థితి క్షీణిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కార్మికులను బాధించడం, ఉద్యోగావకాశాలలో పక్షపాతం చూపించడం ఈ సంస్థలలో అధికంగా ఉన్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు ప్రసంగిస్తూ, కార్మికులు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల కార్మికుల అవసరాలు, సమస్యలు తెలుసుకోదగినవి పాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

శాసనమండలి సభ్యుడు శ్రీటి. గోవిందసింగ్, కార్మిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాషాజాన్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

ప్రారంభంలో ఈ సదస్సు అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ ఎన్. ఎం. రామస్వామి వందన సమర్పణతో సభ ముగిసింది.

గ్రాట్యుయిటీ బిల్లు: పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదన

ఖాదిల్కర్ వెల్లడి: హైదరాబాదులో ప్రభుత్వ సంస్థల కార్మిక సదస్సు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 9

పరిశ్రమలు, దుకాణాలు, వైద్యశాలలో పనిచేసే కార్మికులకు గ్రాట్యుయిటీ పథకం అమలుజరపడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వచ్చే సమావేశంలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నదని, కేంద్ర కార్మిక, పునరావాస శాఖా మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నేడిక్కడ ఒక సభలో చెప్పారు.

భారత జాతీయ కార్మిక కాంగ్రెసు రాష్ట్ర విభాగం వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ రంగ సంస్థల కార్మిక సదస్సును ప్రారంభిస్తూ, పరిశ్రమలలో కార్మికులు, యజమానులకు మధ్య తరచు సంభవించే తగవులను సత్వరం పరిష్కరించడానికిగాను ప్రభుత్వం ఒక పరిశ్రమల కార్మిక కమిషన్‌ను ఏర్పాటు చేయగలదని శ్రీ ఖాదిల్కర్ సూచించారు. భారత జాతీయ కార్మిక సమితి సూచనల ప్రకారం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిద్వారా కార్మిక సమస్యలు, తగవులు త్వరగా పరిష్కారమయ్యేందుకు వీలుంటుందనిఆయన అన్నారు.

సభకు రాష్ట్ర కార్మికశాఖామాజీమంత్రి, కార్మిక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

సామాజిక దృక్పథంతో మారుతున్న విలువలు దృష్టిలో ఉంచుకుని సామ్యవాద స్థాపన కోసం ప్రతి కార్మికుడు అధికోత్పత్తికి ప్రయత్నించాలని ఆయన కార్మికులను కోరారు.

ప్రభుత్వరంగ సంస్థలలో యాజమాన్యం కార్మికుల మధ్య సత్సంబంధాలు అభివృద్ధికై యాజమాన్యంలో కార్మికుల పాత్ర కూడా ఉండాలని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక శ్రేయస్సు కోసం అనేక పథకాలను ఆలోచిస్తున్నప్పటికీ పాకిస్తాన్ వల్ల దేశంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి వలన వెనుకబడి పోతున్నాయని ఆయన చెప్పారు. దేశంలో మధ్యంతర ఎన్నికల తర్వాత కొత్తకాంగ్రెసు ప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నదని, ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఉత్పత్తి స్థాయి, కార్మికులు యజమానుల మధ్య సత్సంబంధాలకు, వారు యిద్దరూ కలిసి ఒక చోట కూర్చుని

(మిగతా 8వ కాలంలో)

జాతీయ బ్యాంకులపై సమగ్ర నివేదికలు

కొత్తకాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

హుబ్లీ, నవంబరు 9: జాతీయ బ్యాంకులు ఏ విధంగా పని చేస్తున్నది పరిశీలించి వాటిలోపాలను సరిదిద్దేటందుకు తగు సూచనలు సహా నివేదికలు తయారు చేసి పంపించవలసిందిగా ప్రణాళికా మంత్రిని ఆర్థిక మంత్రి కొత్త కాంగ్రెసు అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గం వారు కోరారు. ఈ విషయాన్ని ఎం. పి. కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ కొల్లూర్ సుబ్బన్న పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆకస్మిక దాడిజరిగితే ఎదుర్కొనేందుకు సన్నద్ధత

విశాఖలోని నౌకాదళాధికారులతో మాట్లాడుతూ రాష్ట్రపతి గిరి హెచ్చరిక

విశాఖపట్నం, నవంబర్ 9:

దేశం ఈనాడు తీవ్రమైన సవాలును ఎదుర్కొంటున్నదని, అకస్మాత్ దాడినుంచి రక్షణకు సిద్ధంగావుండాలని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ హెచ్చరించారు.

అందువల్ల దేశరక్షణకుఅత్యున్నతస్థాయిలో సన్నద్ధంగా వుండాలని ఆయన చెప్పారు.

రాష్ట్రపతినేడిక్కడ నౌకాదళనౌకలనేవును సందర్శించారు. ఆ సందర్భంగా అధికారులు నౌకాదళ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఎలాంటి కష్టాలు ఎదురైనా చిరునవ్వుతో వాటిని స్వీకరించాలని ఆయన ఉద్బోధించారు.

అకస్మాత్తుగా దాడికి అప్రతిభులం కారాదని, అంతేగాక శక్తిమంతంగా, కృతనిశ్చయంతో ఎదురుదెబ్బ తీయాలని రాష్ట్రపతి చెప్పారు. తక్షణ, శక్తిమంతంగా ఎదురు దెబ్బ తీయగల విధంగా మనం సన్నద్ధులమై వుండాలని ఆయన ఉద్బోధించారు.

హిందూమహాసముద్రం చాలా విశాలమైనదని, దాని రక్షణ బాధ్యత నౌకాదళం భుజస్కంధాలపై ఉన్నదని రాష్ట్రపతి అన్నారు. హిందూమహాసముద్ర రక్షణ అంటే దేశభద్రతేనని ఆయన చెప్పారు. బంగాళాఖాతానికి చెప్పుకోదగ్గ ప్రాముఖ్యత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

తూర్పు నౌకాదళం కీలకపాత్రను నెరవేరించుకుంటుందని, దనిపై గురుతర భారం ఉన్నదని, శ్రీ గిరి చెప్పారు. ఈ నౌకాదళం తన విద్యుక్తధర్మాన్ని అంకిత భావంతో, ధైర్యముతో కృతనిశ్చయంతో నిర్వర్తించగలదని తాను చూచినదాన్ని బట్టి, తాము విన్నదాన్ని బట్టి తమకు విశ్వాసం కుదిరిందని, ఆయన అన్నారు.

ఐ. ఎన్. ఎస్. సర్కార్స్ నౌకాదళ స్థావరానికి రాష్ట్రపతి చేరినప్పుడు 31 ఫిరంగులు ప్రేల్చి ఆయనకు స్వాగతమివ్వబడింది. నౌకాదళంచే రాష్ట్రపతికి గౌరవవందనం సమర్పించబడింది. వైస్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్ (ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్, తూర్పు నావల్ కమాండ్)లో కలసి ఆయన నౌకాస్థావరం వద్దకు వచ్చారు.

శరణార్థులపోషణభారం

రాష్ట్రపతి వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 9: బంగ్లాదేశ్ శరణార్థులకు తిండి వసతి కల్పించడానికి భారత్ ఎక్కువగా ఖర్చుపెట్టవలసి వస్తున్నదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ సమస్య విషయంలో భారత్ చైనాలిని వివిధ దేశాలకు వివరించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విదేశీ పర్యటన గావిస్తున్నారన్నారు. 90 లక్షల మంది బంగ్లాదేశ్ శరణార్థులు భారత్‌కు వచ్చారు.

మనకు సానుభూతి లభించినా మనం స్వశక్తిపై ఆధారపడవలెనన్నారు.

ఇక్కడ న్యాయవాదుల సంఘం సమా

(మిగతా 4వ పేజీలో)

సరిహద్దు సమస్యతో సంబంధంలేకుండా చైనాతో యథాపూర్వ సంబంధాలు

భారత్ సిద్ధమేనని పారిస్‌లో ప్రధాని ప్రకటన: అక్సాయ్‌చిన్ ప్రాంతంపై చర్చించవచ్చునని శ్రీమతి గాంధి సూచన

పారిస్, నవంబర్ 9:

భారత్ చైనాల మధ్యగల సరిహద్దు సమస్య పరిష్కారంకోసం వేచిచూడకుండా చైనాతో మామూలు సంబంధాల పునరుద్ధరణకు, రాయబారుల మార్పిడికి భారత్ సిద్ధంగా వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొన్నారు.

చైనాతో మామూలు దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ఫ్రాన్స్ పలుకుబడిని భారత్ ఉపయోగించుకుంటుందా? అని పత్రికా విలేఖరుల సమావేశంలో విలేఖరులు ప్రశ్నించగా, దౌత్య వ్యవహార స్థాయిలో చైనాతో భారత్‌కు దౌత్య సంబంధాలున్నాయని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

రాయబారుల మార్పిడికి మాకు అభ్యంతరం లేదు. ఇది జరుగుతుందనే ఆశిస్తున్నాము. ఫ్రెంచి ప్రభుత్వం సహాయపడగలిగితే అందుకు మాకు అభ్యంతర మేమీలేదు.

అక్సాయ్‌చిన్ ప్రాంతం విషయంలో యథాతథ స్థితి ప్రాతిపదికగా చైనాతో మామూలు సంబంధాల పునరుద్ధరణకు భారత్ సిద్ధంగా ఉన్నదా అని అంతకుముందు విలేఖరులు ఆమెను ప్రశ్నించారు.

ఈ విషయం చర్చించవచ్చు. సంబంధాలను మామూలు స్థితికి తీసుకురావడంగురించి చేసిన 1966 లో ప్రధాని అయిన వెంటనే ప్రకటన చేశాను అని శ్రీమతి గాంధి జవాబిచ్చారు.

---:o:---

సింగపూర్‌లో పాక్ హైకమిషన్ ఉద్యోగి

బంగ్లాదేశ్‌కు విదేయునిగా మార్పు

సింగపూర్, నవంబర్ 9: ఇక్కడ పాకిస్తాన్ హైకమిషన్‌కు చెందిన శ్రీఅలీఅహ్మద్ అనే ఉద్యోగి బంగ్లాదేశ్ పట్ల తన విదేయత ప్రకటించారు. తూర్పుబెంగాలులో అధ్యక్షుడు యాహ్యాఖాన్ సాగిస్తున్న హేయమైన చర్యలను వివరిస్తూ ఆయన పాక్ అధ్యక్షునికి ఒక బహిరంగ లేఖ వ్రాశారు.

తన స్థానంలో ఒక పశ్చిమ పాకిస్తాన్ ఉద్యోగిని నియమించి, తనను ఇస్లామాబాద్ తిరిగి రావలసివచ్చినా ఆదేశించారని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

బెంగాలీల లక్ష్య సాధనకు తోడ్పడే ఉద్దేశంతో తాను బంగ్లాదేశ్‌కు విదేయుడుగా మారుతున్నట్లు ఆయన చెప్పారు.

భారత్ ఎదురుదెబ్బ

కృష్ణనగర్, నవంబర్ 9: ఇక్కడకు 40 కిలో మీటర్లు దూరంలో గల భారత సరిహద్దు గ్రామం లునాగంజ్‌పై మొన్న పాయంత్రం సుంచి ఎలాంటి కవ్వింపు లేకుండా కొన్ని గంటలపాటు కాల్పులు జరిగిన పాకిస్తానీ తుపాకీ కాల్పులను భారత సరిహద్దు దళం నిన్న అరికట్టింది.

బంగ్లా సమస్యపై హత్తిగావాక్ పక్షం వహించడానికి చైనా అయిష్టత

చైనీస్ విదేశాంగమంత్రి ఇటీవల చేసినప్రకటనపై లండన్ టైమ్స్ ప్రభృతి పత్రికల వ్యాఖ్య

పారిస్, నవంబరు 9: బంగ్లాదేశ్‌పై చైనా చేసిన తాజా ప్రకటన పూర్తిగా పాకిస్తాన్ పక్షం వహించేందుకు పోవ్ ఇవ్వడానికి చైనా అయిష్టంగా ఉన్నట్టు సూచిస్తున్నదని లండన్ టైమ్స్ వ్యాఖ్యానించింది.

శ్రీ భుట్టో నాయకత్వాన పెకింగ్ వెళ్లిన పాకిస్తాన్ ప్రతినిధి వర్గం గౌరవార్థం జరిగిన విందులో చైనా తాత్కాలిక విదేశాంగ మంత్రి చిపెంగ్ ఫె చేసిన ప్రకటనను లండన్ టైమ్స్ మొదటి పుటలో ప్రచురించింది. గార్డియన్, ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రిక కూడా ఈ ప్రకటనను ప్రముఖంగా ప్రచురించింది.

భారత పాకిస్తాన్ ప్రచారం అన్న శీర్షికకింద టైమ్స్ పత్రిక సంపాదకీయం వ్రాస్తూ, శ్రీ భుట్టో పెకింగ్ యాత్ర ఫలితాలు శ్రీమతి గాంధికి హర్షం కలిగిస్తాయని తెలిపింది.

పాకిస్తాన్ తన ప్రతినిధి వర్గాన్ని ఒక్క పెకింగ్‌కు మాత్రమే పంపడం పాకిస్తాన్ వాదం ఎంత బలహీనమైనదో సూచిస్తుందని ఎలాంటి సంయుక్త ప్రకటన లేకుండా శ్రీ భుట్టో పెకింగ్ విడిచి వెళ్లడం, గట్టి హామీ ఇవ్వడానికి చైనా అయిష్టంగా ఉన్నదన్న విషయం సూచిస్తూ ఉన్నదని ఆ పత్రిక వ్రాసింది.

శ్రీ చిపెంగ్‌ఫె ప్రసంగంలోని కొన్ని భాగాలు శ్రీ భుట్టో బెదిరింపులకు అవకాశం కల్పించినప్పటికీ, ప్రస్తుత సంక్షోభంపై చైనా అభిప్రాయంలో చాలా భాగం, 1965 భారత్—పాక్ యుద్ధం నాటి వైఖరికి చాలా భిన్నమైనదని, చైనా అంతర్జాతీయ విధానంలో మార్పు రావడం దీనికి కారణమని ఆ పత్రిక తన సంపాదకీయంలో వివరించింది.

ఈ సమస్య పాతది కాదని, కొత్త సమస్య అన్నది శ్రీమతి గాంధి గట్టిగా చేస్తున్న వాదాలలో ఒకటని, అసంఖ్యాకమైన శరణార్థుల సమస్యను భారత్ ఎదుర్కొనే పరిస్థితి కల్పించిన ఈ సంక్షోభం ఒక దేశాన్ని మరోక దేశంతో తులామానం చేయడానికి అవకాశం కల్పించదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు ఆ పత్రిక వ్రాసింది.

శ్రీమతి గాంధి వివిధ దేశాల సానుభూతిని సంపాదించగలిగినప్పటికీ, పాకిస్తాన్ పోరాట శక్తిని తగ్గింపచేసే సాధానంగా దానిని సమ్మతులు నిలువదల చేయడానికి వివిధ దేశాల చేత ఉమడిగా సమ్మతింప చేయడంలో ఆమె నిమయం పాందలేక పోయారని ఆ సంపాదకీయం వ్రాసింది. వాషింగ్టన్‌లో నిక్సన్ నుంచి ఏ విధమైన వాగ్దానం ఆమె పొందలేక పోయారు. భద్రతా మండలిలో నాలుగు శాశ్వత సభ్య దేశాలలో శ్రీమతి గాంధి పర్యటన, చైనాలో భుట్టో పర్యటన ఇంత వరకు ఈ అయిదు దేశాలు తూర్పు పాకిస్తాన్‌లో ఎనిమిది మాసాలుగా సాగుతున్న సంఘటనలు సక్రమమేనా, కాదా అన్న విషయమై ఏకాభిప్రాయానికి వచ్చేట్టు చేయలేకపోయిన వని సంపాదకీయం ముగింపు వాక్యాలలో పేర్కొనడం జరిగింది. అయితే రాజకీయ సంబంధమైన కొన్ని మినహాయింపులను పట్టుకొని ప్రాకులాడుతున్న పాకిస్తాన్ ప్రభుత్వానికి ఇది సంతృప్తికరమైన పరిస్థితి కాదని, తూర్పు పాకిస్తాన్ ప్రజలు వీటిని వాంఛించటం లేదని ఆ పత్రిక వ్రాసింది.

"చిన బాబుగారు
చెడిపోయారేమోగాని
చెడ్డవారు మాత్రం కాదమ్మా
ఈ బోధ ఎవరిది? ఎందువల్ల
చేయవలసి వచ్చిందో
"ప్రేమనగర్"లోనే చూడాలి!
ప్రేమనగర్
నూతన చిత్రం
నిర్మాత: డి. రామానాయుడు
దర్శకత్వం: డి. యోగానంద్

Studio Katha
ఆదదాన్ని అందగత్తెగా పుట్టించి నప్పుడే
దగవంతుడు కష్టాలు కూడా రాసి పెడతాడు
కాబోలు! లేకపోతే శ్రీరామచంద్రుడి లాంటి
భర్తే అనుమానించడ మేమిటి నన్ను?...
నా కేది గతి అప్పుడూ—
రామచిలిత ఫిలింస్
రామాలయం
కె. బాబూరావు కె.వి. ప్రభాకర్
SUVARNA



ఈ ప్రణయానికి, పాడుసేవలకి
బలైపోతున్నట్టు వూరిగడం మానేసి
కలుగుతున్నదోచూశారా, నాలుగడుగులు
రాకూడాటం నేర్చుకోరా! అదేలోకంలో జీవిత!
అనువూర్ల కంబైన్స్
తీర్పుకూతురు
దర్శకత్వం: జి. రామిరెడ్డి
సంగీతం: సి. నారాయణరెడ్డి, సి. ఆనంద్, కె. క్రాంతికుమార్, బి. రఘుపతి
అనువూర్ల ఎంటర్



వైద్యము

20సం॥రు నైగా ప్రఖ్యాతి చెందిన ఆయుర్వేదం (ఆస్త్రా)లోపరిశుభ్రం, స్వచ్ఛతం, పోలియో, కెటరాక్టులోపభవనివారణకుఖర్చు, ఉచితచికిత్స (Free)దా॥ సి.ఎం.పి. R.M.P, కాకినాడ—4

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి
Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab)

తంతి & తపాలా శాఖ

ఎస్టిమేటీవు ఇంజినీరు, సివిల్ డివిజన్ (ఏ & టి), హెచ్. నం. 3—4—847, జర్నలిస్టువీధి, హైదరాబాద్—27 (ఎ. ప.) వారు యీ క్రింద వివరించిన పనులకు టెండర్లు అందుకోను తేదీని 27-10-71 నుండి 17—11—71 వరకు పొడిగించి యున్నారు. టెండర్లు 17—11—71తేది సా. 3 గంటలవరకు అందుకొనెదరు.

1. గుడివాడ (కృష్ణా జిల్లా) యందు హెచ్. ఏ. ఇ. భవనము పునర్నిర్మాణము. ఎస్టిమేటు ఖరీదు రు. 2,86,111.
2. సికందరాబాద్‌నందున్న టి. ఇ. భవనము నకు వర్టికల్ ఎక్స్‌టెన్షన్. ఎస్టిమేటు ఖరీదు రు. 2,84,174.

టెండర్లు అదే దినము సా. 3.30 గంటలకు తెరవబడును. టెండరు ఫారములు కావలసినవారు ఈ ఆఫీసునుండి నగదిరుసుము లన్నింటితో సా. 3 గంటల వరకు సెట్టు ఒకటికి రు. 15 వంతున తేది 15—11—71 వరకు చెల్లించి, ఒరిజినల్ కరెంటు ఇన్‌కం టాక్సు సర్టిఫికేటు నురియు ఎన్‌లిస్ట్‌మెంట్ రుజు నిబంధనములు దాఖలుచేసి పొందవచ్చును. ఇతర వివరములకు తేది 10—11—71 గల ఇండియన్ రెడ్‌జర్నల్ చూడగోరదమైనది.
davp 710(548).71

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము (అనకాపల్లి)

సామిల్లు డివిజను, రాజమండ్రి

సామిల్లు డివిజన్, కడప వేలం నోటీసు నిబంధనల ననుసరించి రాజమండ్రి సర్కిల్ సామిల్లులో నిల్వయుంచబడినమూడు 100 ఘ.మీ మారుజాతి స్థైబాలు లాట్లు వారిగా తేది 15—11—71ని. ఉదయం 8—30 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారిచేగాని,వారి యనుమతి పొందిన మరొకరిచే గాని బహిరంగ ముగ వేలం చేయబడును.

2. వేలంలో పాడదలచిన వారు పాటకు పూర్వము రూ. 300/లు. ధరావతు కట్టవలెను. ఒక లాటుకు హెచ్చు పాటదారుడు అయినచో, మరియొక లాటు పాడదలచిన ప్రతి లాటుకు రూ. 300/లు. ధరావతు కట్టవలెను. హెచ్చు పాటదారుడు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతు గాక పాట మొత్తంలో 1/10 వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించినచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాపసుచేయబడును. మొత్తము పాట సొమ్ముపై సేల్సుటాక్సు వెంటనే కట్టవలెను. ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి లేక సామిల్లు సూపరింటెండెంట్, ప్రభుత్వ సామిల్లు, రాజమండ్రిలో గాని తెలుసుకొనవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా ఆటవీ కాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

కావలెను

ఆయా స్థానిక బడులలో టీచర్ వర్కుగా పనిచేయుటకు అగినవ్యక్తులు ఇంటర్ చదువుకొనవలెను. కనీస విద్యార్హతలిచి, 18సం॥వయస్కులు తక్కువవలేని వయస్సు గలవారు మాత్రం పూర్తి వివరాలతో దరఖాస్తులతో పోస్టు కవరుద్వారా 13—11—71లోగా చేరేలావంపవలెను. బాక్సు నెం3432,C/oఆంధ్రపత్రిక,విజయవాడ—3

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

విశాఖపట్నం ఎన్. ఎ. డి. యందు కొన్ని సాంకేతిక పనులు మరమ్మతు చేయుటకై టెండర్లు జారీ చేయుటకు గాను తగినవర్గము నకు చెందిన కంట్రాక్టర్ల వద్ద నుండి తేది 17—11—1971 వరకు దరఖాస్తులు గారిసన్ ఇంజినీర్, విశాఖపట్నం—4 వారికి కోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 1.15 లక్షలు. ఇతర వివరములకు తేది 11 నవంబర్ 1971 గల ఇండియన్ రెడ్ జర్నల్ చూడవలెను.

ఆంధ్రా యూనివర్శిటి

సవరించిన ప్రకటన

బి. ఇ. (సర్టిఫికేట్ కోర్సు) మెట్రిమెంటల్ పరీక్షలు ఈ క్రింద తెలిపిన తేదీలలో ప్రారంభము కాగలవు.

బి.ఇ.II/IV.... 15—11—1971
బి.ఇ.I/IV .... 29—11—1971

(పై ఆర్డర్)
పి.హెచ్. శ్రీరామమూర్తి,
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు,
తేది 6—11—1971.

ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు

No. A.IV(1)/6777/71dt29-10.71

టెండరు నోటీసు

ఆంధ్రా యూనివర్శిటి వార్డ్ కాంప్లెక్స్ నందలి టీచర్స్‌హాస్టల్స్‌కొఠాకులకు(డెయిన్స్, రిటైట్‌మెంట్స్), ప్రహారీగోడ నిర్మించు పనులకు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరువారు 22—11—71 సా. 4 గంటల వరకు సీలువేసిన టెండర్లు స్వీకరించెదరు. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను ఒక్కొక్క పనికి రు 4 వంతున చెల్లించి, దరఖాస్తు వ్రాసుకొని రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పైనాన్స్,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు

No. A.IV/6/1610/71 dt30-10.71

టెండరు నోటీసు

మహారాణిపేట యందు 48 మంది విద్యార్థులకు (బాలికలకు) ఆదనపు భవనము నకు టేకు కలప ఫర్నిచరు సరఫరా చేయు నిమిత్తం సీలువేసిన టెండర్లను రిజిస్ట్రార్,ఆంధ్రా యూనివర్శిటీ,వాల్తేరువారు 29—11—71 సా. 4గంటల వరకు స్వీకరించెదరు. షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లను ఒక్కొక్క పనికి రు 4 వంతున చెల్లించి, దరఖాస్తు వ్రాసుకొని రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

జె. ఎస్. శాస్త్రి,
అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పైనాన్స్,
యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన పనికి రేటు / సర్వంలేజి పద్ధతిలో సీలువేసిన టెండర్లు కవర్లలో 22—11—1971 తేది మ॥ 1 గంట వరకు ఈ క్రింది సంతకపుదారునివే స్వీకరించబడును.

వ.నెం.	వివరము	నమూనా విలువ	ధరావతు
		రు.	రు.
1.	పెట్టుగూడ—టెలికమ్యూనికేషన్ లాండ్ లైన్ ఏర్పాటు చేయుటకును, వైర్‌లెస్ వాచర్ హాల్‌కు, రిపేర్ సెక్షన్‌కు ఎస్ అండ్ టి వర్క్ షాపులో భవనము నిర్మించుట.	60000/—	1500/—

ఇతర వివరములను, టెండరు ఫారములను సెట్టు 1కి రు 2/— (రెండు రూపాయల మాత్రం) చెల్లించి ఈ క్రింది సంతకపుదారుని నుండి 19—11—1971 తేది మ॥ 1 గంట వరకు పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్)
సికింద్రాబాద్

Pub 4/352

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సవరణ నోటీసు

నం. T4/DB/HD/3204M తేది 1—11—1971

ఈ ఆఫీసు లిమిటెడ్ టెండరు నోటీసు నం. 2503 M తేది 11—9—71 కి సవరణ 1 వ అయిటమునకు అనగా అనంతపూరు జిల్లా, గొడ్డుమర్రి సబ్‌స్టేషనున చిత్రావతి నదిపై అడ్డముగా ఆనకట్టు నిర్మించుటకై 2889 M తేది 12-10-1971 గల సవరణను సంబంధించి యీ క్రింది సవరణ ప్రకటించడమైనది.

వ.నెం.	వివరము	లోగడ తేదీ	ప్రస్తుతపు తేదీ
1.	టెండరు షెడ్యూళ్లను దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేదీ.	28—10—71	15—11—71
2.	షెడ్యూళ్ల సమర్పయి చేయగల కాలము.	1—11—71 నుండి 6—11—71 వరకు	17—11—71 నుండి 22—11—71 వరకు
3.	టెండర్లు తెరువబడు తేది	10—11—71	25—11—71

ఇతర వివరములు మరియు షరతులు యేమాత్రం మారకుండా వుండగలవు.

టిలిపి, హెచ్‌ఎస్‌సి జర్నల్, అనంతపూరు.

(సం) టి. జతి పాటిల్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి.

బంగ్లా సంక్షోభంపై బారత్, ఫ్రాన్స్‌ల ఏకాభిప్రాయం

రాజకీయ పరిష్కారం అవసరమని పాంపిడో, శ్రీమతి గాంధీల విజ్ఞప్తి

పారిస్, నవంబరు 9:

బంగ్లాదేశ్ సంక్షోభంపై రాజకీయపరిష్కారం జరగాలని ఫ్రెంచి అధ్యక్షుడు జార్జి పాంపిడో, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి కోరారు.

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం శ్రీ పాంపిడో నిన్న మధ్యాహ్నం ఎలిసీభవనంలో ఇచ్చిన విందులో మాట్లాడుతూ, ఉభయ వాయకులు పై విధంగా చెప్పారు.

శ్రీ పాంపిడో మాట్లాడుతూ తూర్పు బెంగాల్ సంక్షోభానికి కారణాలు రాజకీయ పైనవేనని, ఈ సమస్యకు సంబంధించిన ప్రజల అంగీకారంతో రాజకీయ పద్ధతుల ద్వారా దీనిని పరిష్కరించాలని చెప్పారు.

ఇది జరిగితేతప్ప, ఊహించలేనంత తీవ్ర పరిణామాలకు భారత ఉపఖండం గురి కాగల దని ఫ్రాన్సు భయాందోళనలు చెందు తున్నారని శ్రీ పాంపిడో చెప్పారు.

ఆయన శ్రీమతి గాంధి వైపు తిరిగి, కాని యుద్ధాన్ని నివారించడానికి మీరు వకల ప్రయత్నాలు చేయగలరనే నా విశ్వాసం. ఈ కృషిలో మీరు సఫలులు కావాలని ఫ్రెంచి ప్రజలు, నేను ఆకాంక్షిస్తున్నాము అన్నారు.

శ్రీమతి గాంధి తమ జవాబులో ఇలా పేర్కొన్నారు : మా సుస్థిరతకు, భద్రతకు ముప్పు వాటిల్లిన దుపడంలో ఆనుమానం లేదు. ఈ ప్రాంతం అంతటిలోను శాంతికి ముప్పు వాటిల్లిందనే మేము భావిస్తున్నాం. రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలి, అది సజీవమైనదిగా ఉండడానికిగాను తూర్పుబెంగాల్ ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు అది ఆమోదయోగ్యంగా ఉండాలి.

తూర్పుబెంగాల్‌లో సాగుతున్నది మనం మామూలుగా చెప్పుకునే అంతర్యుద్ధం కాదని, ప్రజాస్వామ్య పంథాలో ఒటు వేసిన కోట్లాది మందికి జాతి మొత్తంగా యిచ్చే శిక్ష అని శ్రీమతి గాంధి అన్నారు.

సమితిలో చైనాకు సభ్యత్వం లభించి నందుకు, చైనాలో చర్చలు అమెరికా ప్రారంభించినందుకు శ్రీమతి గాంధి హర్షం వ్యక్తం చేస్తూ ఈ విషయంలో ఫ్రాన్స్ ఎంతో దూరదృష్టిని, రాజకీయ దక్షతను ప్రదర్శించిందన్నారు.

—:o:—

పంజాబ్‌లో రు. 1 కోటి మేరకు కొత్తపన్నులకై త్వరలో ఆర్డినెన్స్

చండీఘర్, నవంబరు 9 : బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయానికై కోటి రూపాయలు సేకరించే నిమిత్తము కొత్త పన్నుల విధింపు త్వరలో ఆర్డినెన్స్ జారీ చేయాలని పంజాబ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

సినిమా టిక్కెట్లపై పన్నార్జీలు, రాష్ట్ర రాబడి టిక్కెట్లు, మ్యూటర్లు, కార్లపై కొద్దిపాటి పన్నుల రూపంలో ఈ కొత్త పన్నులు ఉంటాయని నవంబర్ 15 నుంచి అవి అమలులోకి రాగలవని అధికారవర్గాలు తెలుస్తున్నది.

—:o:—

భారత్‌చే మితంగా ఆయుధాల సేకరణ

ఢిల్లీలో అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 9: రష్యా నుంచి భారత్ ఆయుధాల దిగుమతిని ఇటీవల ఎక్కువ చేసినట్లు వచ్చిన వార్తలు సరిగా కాదని అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

మనకు అతి తక్కువగా ఉన్న కొన్నిరకం ఆయుధాలను, సామగ్రిని భర్తీచేసుకునేందుకు పరిమితంగానే విదేశాల నుంచి ఆయుధాలు తీసుకుంటున్నామనిఆయన తెలిపారు.

పాకిస్తాన్‌పై భారత్ ఆయుధాల కొనుగోలుకుగాను విదేశాలకు ఎగబడటం లేదని కూడా ఆయన అన్నారు.

పాకిస్తాన్ నుంచి వైద్యుడు రాక

ఢిల్లీలోని పాక్ హైకమిషన్ కార్యాలయానికి

న్యూఢిల్లీ, నవంబరు 9: ఢిల్లీలోని పాక్ హైకమిషన్ కార్యాలయానికి పాకిస్తాన్ నుంచి ఒక వైద్యుడు వచ్చినట్లు భారత ప్రభుత్వానికి సమాచారం తెలిసిన విషయాన్ని అధికార ప్రతినిధి ఒకరు ధ్రువీకరించారు.

ఆ వైద్యుడు భారత్ రావడానికిగల కారణం మేమిటో తాను చెప్పలేనని ఆయన అన్నారు.

పాక్ హైకమిషన్ కార్యాలయంలో బెంగాలీ ఉద్యోగి శ్రీ హుస్సేన్‌అలీని, ఆయన కుటుంబాన్ని నిర్బంధించిన సంఘటనకు, పాకిస్తాన్ నుంచి వైద్యుడు రావడానికి సంబంధం కలదని బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయ వర్గాలవారు అన్నారు.

గతమంగళవారంనాడు పాక్ హైకమీషన్ కార్యాలయంలో శ్రీ హుస్సేన్ అలీని, ఆయన కుటుంబ సభ్యులను పాక్ ఉద్యోగులు చిత్రహింసలకు గురి చేశారు.

యూహ్యాఖాన్ పీర్జాదాల మధ్య విభేదాలు

ఇస్లామాబాద్, నవంబరు 9: పాక్ అధ్యక్షుడు యూహ్యాఖాన్‌కు, లెఫ్టినెంట్ జనరల్ పీర్జాదాకు మధ్య విభేదాలు ఉత్పన్నమయినవని సమాచారం అనతలనుండి వచ్చిన వార్తలు తెలుపు తున్నవి.

లాహోర్ సరిహద్దులలో వున్న గ్రామాల ప్రజలను ఖాళీచేయించారు. వీరికి నష్ట పరిహారం, ప్రత్యామ్నాయ భృతి, ఇచ్చేపని వస్తాయి యూహ్యాఖాన్‌కు, పీర్జాదాకు మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిసింది.

పాక్ హైకమిషన్ ప్రతి మూడు సైనికుడికి జాలీ చేయబడిన గ్రామాల ప్రజలలో బంధువులు వున్నారు.

స్థానికదళాల స్థైతిక్స్థాయి దిగజారి పోయినదని, అందుచేత వారిలో ధైర్య స్థయిర్యాలు నింపాలంటే అగ్రశ్రేణి ప్రాంతాలలో పర్యటించాలని యూహ్యాఖాన్‌ను పీర్జాదా ఒత్తిడి చేశారు.

కాశ్మీర్‌లో పాక్‌చే 180 ఉల్లంఘనలు

జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఆరే పదిగా ఉల్లంఘించడంపై తాము చేసిన ఫిర్యాదులన్నీ సమితి పరిశీలనకు తీసుకున్న చర్యను గురించి భారతదేశం సమితి కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతోంది.

అక్టోబర్ 1 నుంచి ప్రస్తుత శనివారం వరకు పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని 180 మార్లు ఉల్లంఘించిందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

తూర్పు,పశ్చిమరంగాలలో ఉధృతంగా పాక్‌కాల్పులు

న్యూఢిల్లీ, నవంబర్ 9 : తూర్పు పశ్చిమ సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యాలు భారత ప్రాంతాలపై తన దుర్యవర్తనను ఉధృతం చేస్తున్నాయి.

త్రిపుర, మేఘాలయ పశ్చిమబెంగాలు సరిహద్దులలో భారత ప్రాంతాలపై పాకిస్తాన్ సైనికులు పదే పదే కాల్పులను సాగిస్తున్నారు. జమ్ము కాశ్మీర్‌లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ ఇంకా ఉల్లంఘిస్తూనే ఉంది.

ఈ ప్రాంతాలనుంచి ఈ నెల 4 నుంచి 7 వరకు అందిన సమాచారాన్ని బట్టి తత్ఫలితంగా కూడా పాకిస్తాన్ ఉపయోగించిన సైన్య ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు. భారత భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయి.

త్రిపురసరిహద్దులోని కపూర్‌పూర్ ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు సరిగా ఉద్దేశంగా కాల్పులు జరుపుతున్నారు. ఈ ప్రాంతంలో ఈ నెల 5, 6 తేదీలలో ఉభయ సైన్యాల మధ్య కాల్పులు జరిగాయి. ఒక పాకిస్తాన్ సైనికుడు చనిపోయాడు.

అదే రోజున జెలోనియా సమీపంలో పాకిస్తాన్ సైనికులు జరిపిన కాల్పులలో ఇద్దరు భద్రతా కానిస్టేబుల్స్ ఒక పౌరుడు గాయపడ్డారు.

పశ్చిమబెంగాల్‌లో పశ్చిమ దినాజ్‌పూర్ జిల్లాలోని బాలర్‌ఘాట్ సమీపంలోను మేఘాలయలో తురలు35 కిలోమీటర్ల దూరంలోను ఈ నెల 4, 5 తేదీలలో ఉభయ సేనల మధ్య కాల్పులు జరిగాయి.



అంతర్జాతీయ పరిణామాలు పరిశీలించు సంస్థ (మనిలా—ఫిలిప్పీన్స్) డైరెక్టర్ డా. ఆర్. ఎఫ్. చాండ్లర్ అక్టోబర్ 20 న హైదరాబాదు జాబితీ హాలులో—ఆంధ్రప్రదేశ్‌కు ఆయన రాక సందర్భంగా—ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ చిత్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యం, ప్రాజెక్టు సమన్వయాధికారి శ్రీ ఎస్.సి.ఎస్.శాస్త్రి గార్లనుకూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

భారత్, పాక్ సంబంధాలు

చౌఎన్—లై ప్రస్తావించలేదని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 9: పాక్ ప్రతినిధి విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో చైనాప్రధాని చౌఎన్—లై గౌరవార్థం విందు చేశారు. ఈ విందులో చౌఎన్—లై తన ప్రసంగంలో భారత్—పాక్ సంబంధాలను ప్రస్తావించలేదు. కనీసం బంగ్లాదేశ్ సమస్యను కూడా ప్రస్తావించ లేదు.

పాక్, చైనాల మధ్య స్నేహసంబంధాలు, సహకారం గురించి మాత్రమే ఆయన ప్రస్తావించారు. కాని ఉపఖండంలో అత్యధిక పరిస్థితి గురించి ఏమీ మాట్లాడ లేదు.

ఆసియాలో శాంతి, సహకారం కోసం పాకిస్తాన్ కృషి చేస్తున్నదని ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వ్యవహరిస్తున్నదని భుట్టో చెప్పారు. భారత్—పాక్ సంబంధాలను భుట్టో కూడా ప్రస్తావించ లేదు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ నెల 8 న విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఆర్ట్స్ కాలేజి నూతన భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ కందూభాయ్‌దేశాయ్, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావులు కూడా చిత్రంలో చూడవచ్చు.

శరణార్థులు తిరిగి వెళ్లినప్పుడే బారత్ సేనల ఉపసంహరణ

జగ్‌జీవన్‌రామ్ ప్రకటన: పాకిస్తాన్ చైనా నుంచి పొందగల సహాయాన్ని భారత్ అంచనా వేస్తున్నదని వివరణ

జాల్మార్, నవంబరు 9: యుద్ధం వస్తే పాకిస్తాన్ ప్రజ తమంత ఏ మేరకు సహాయం పొందగలదన్న విషయాన్ని భారత్ పరిశీలిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ చెప్పారు.

రాజస్థాన్ సరిహద్దులలో గల జాల్మార్, జైసాల్మీర్ పట్టణాలలో విస్తృత జరిగిన పెద్ద బహిరంగ సభలలో మాట్లాడుతూ అయన పై విధంగా చెప్పారు.

చైనా తాత్కాలిక విదేశాంగ మంత్రి శ్రీ చెంగ్‌పెంగ్‌ఫీ మొన్న పెకింగ్‌లో పాక్‌ప్రతినిధి వర్గానికి యిచ్చిన విందులో మాట్లాడుతూ బంగ్లాదేశ్ సంక్షోభానికి సమంజసమైనటు వంటి పరిష్కారాన్ని కనుగొనాలని పాకిస్తాన్‌ను కోరారని జగ్జీవన్‌రామ్ అన్నారు.

కోటి మంది బంగ్లా శరణార్థులు తిరిగి వెళ్ళడానికి వీలుగా పరిస్థితులను సృష్టించడానికి వీలుగా శాంతియుతమైన అన్ని పద్ధతులను భారత్ అన్వేషించగలదని, అవసరమైతే ఇతర మార్గాలను చేపట్టగలదని ఆయన తెలిపారు.

ఎలాంటి పరిస్థితిలోను బంగ్లా శరణార్థులను మనం శాశ్వతంగా అట్టిపెట్టుకుని పోషించలేమని, వీరికి ప్రతి రోజు రెండు వందల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతున్నదని రక్షణ మంత్రి సేర్కొన్నారు.

సరిహద్దులనుంచి మన సేనలు ఉపసంహరించబడాలని ప్రపంచ దేశాలు అభిప్రాయ పడుతుంటే బంగ్లా శరణార్థులు గౌరవ ప్రదంగా తిరిగి వెళ్ళటమన్న కూడా ప్రపంచ దేశాలు చూడాలని, కేవలం పరిమాణ పరంగా ప్రయోజనం లేదని శరణార్థుల ప్రవాహం ఆగిపోవాలని, భారత్‌లో పున్న బంగ్లాశరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళడం ప్రారంభం కావాలని శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

యుద్ధానికి మనం వ్యతిరేకులమని, కాని పాకిస్తాన్ గనుక దాడి చేస్తే యుద్ధరంగం పాక్ భూభాగంలోనే వుండగలదని ఆయన పునరుద్ఘాటించారు.

రక్షణ మంత్రి రాజస్థాన్‌లో సరిహద్దులలోని అగ్రశ్రేణి ప్రాంతాలలో గత రెండు రోజులుగా పర్యటించారు.

విద్యార్థులలో అశాంతికి నిరుద్యోగమే కారణం

రాష్ట్రపతి ప్రకటన: అఘుపరిశ్రమలను విస్తృతంగా నెలకొల్పాలని సూచన

అనకాపల్లి, నవంబరు 9 : దేశంలో ఉద్యోగావకాశాలు పరిమితంగా ఉన్న కారణంగా విద్యార్థులోకంలో అసంతృప్తి అశాంతి పెరుగుతోందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ చెప్పారు.

ఇక్కడి ఎం. ఎ. ఎల్. కాలేజీలో కొత్తగా నిర్మించిన ఆర్ట్స్ కామర్స్ విభాగం భవనానికి శ్రీ గిరి ప్రారంభోత్సవము చేస్తూ నిరాశ నిస్పృహలపట్ల చైతన్యవంతమైన మార్గమును చూపకపోవడంవల్ల విద్యార్థులలో తీవ్రమైన అశాంతి బయలుదేరినదని చెప్పారు.

కష్టించి పనిచేయడం గౌరవప్రదమైనదని ఈ విషయంలో విద్యార్థులకు ఉత్తమ శిక్షణ గరపాలని ఆయన పేర్కొన్నారు.

విద్యాభ్యాసమంటే కేవలం పుస్తకాలు చదవడం మాత్రమే కాదని జీవితం పట్ల సరి అయిన దృక్పథాన్ని ఆలవరచి విద్యార్థులను ప్రయోజకులుగాను, ఉత్తమ పౌరులుగాను తయారుచేయడానికి ఉపకరించేదిగా ఉండాలని భారతదేశంనుండి అభివృద్ధి దశలో ఉన్న దేశంలో ప్రజల ఆర్థిక జీవితాన్ని మెరుగుపరచడంలో విద్యారంగం ప్రయోజనాత్మకమైన పాత్ర వహించాలని రాష్ట్రపతి నివరించారు.

దేశంలో పారిశ్రామికీకరణం ఆధునికంగా అభివృద్ధి చెందడానికి భారీ పరిశ్రమలు సాధ్యమౌతేనే అయినా లక్షలాది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికిగాను దేశవ్యాపితంగా లఘుపరిశ్రమలను స్థాపించడం విజ్ఞత పరిష్కార మార్గమని ఆయన వాక్కొనెను.

ఏమిలి పద్ధతిలో ఒక రసాయన పరిశ్రమకు రాష్ట్రపతి నిన్న ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా చెప్పారు.

భారతలో నిరుద్యోగమే అతి ప్రధాన మైన సమస్య అనడంలో సందేహం లేదని ప్రస్తుతం లఘుపరిశ్రమల రంగంలో 63 లక్షలమంది ఉద్యోగులు కలరని ఈ రంగములో 3670 కోట్ల రూపాయల విలువగల సామగ్రి ఏటా ఉత్పత్తి అవుతున్నదని ఈ రంగం రోజు రోజుకు అభివృద్ధిచెందడం హర్షణీయమని ఆయన అన్నారు.

చేపల పెంపకం పరిశ్రమను అభివృద్ధి చేయడం అవసరమని రాష్ట్రపతి చెప్పారు.

—:o:—

తమిళనాడులో శాంతి, సామరస్యాల రక్షణ

కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, నవంబరు 9 : తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి రాష్ట్ర ప్రజల కొక విజ్ఞప్తి చేస్తూ తాము విదేశాలలో ఉండే మూడు వారాలలోను రాష్ట్ర ప్రజలందరూ తమిళనాడు సంప్రదాయా సారం రాష్ట్రములో పరిపూర్ణ శాంతి సామరస్యాలను కాపాడాలని కోరారు.

అమెరికా ప్రభుత్వం అప్పగింపై ఆక్షేపణకు బయలుదేరడానికి ముందు ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. దేశ సమైక్యతను సరిహద్దులను పరిరక్షిస్తానని శపథం తీసుకోవలసినదని ఆయన ప్రజలనుకోరారు.

భారత్‌లో పరిస్థితులనుబట్టి అవసరమైతే తాను పర్యటన కాలాన్ని తగ్గించుకొనగలనని శ్రీ కరుణానిధి పత్రికా విలేకరులతో చెప్పారు.

విద్య, పరిశ్రమలు, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాలలో అమెరికా సాధించిన అభివృద్ధులను, సమితి పరిశీలనకు తీసుకున్న చర్యను గురించి భారతదేశం సమితి కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతోంది.

శ్రీ దాసరి రామునాయుడుగారు

మరణం

శ్రీ దాసరి రామునాయుడుగారు

28—10—71 గురువారం అమెరికాలో బంధు మిత్రులను విడిచి, స్వర్గస్థులైనారు. తేది: 13—11—71 శనివారం, పెంటపాడులో మా స్వగృహమందు పెద్ద కార్యం జరుపబడును.

ఇట్లు,
దాసరి అప్పారావు (సోదరుడు),
దాసరి వెంకటేశ్వరరావు (కుమారుడు)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05, 12.30, సా. 7.05
ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.02, 8.10, 9.02 మ. 2.00, సా. 6.00 రా. 9.00.

గురువారం నవంబరు 11

హైదరాబాద్ -ఎ

405.4 మీటర్లు

విశాఖపట్నం 322.5 మీటర్లు
కడప 333.3 మీటర్లు

సా:—5.30 నుండి రా: 10.30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.04మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 గానమధుర 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 లలితసంగీతం 8.20 విజయవాడ వార్తలు

మ:—11.45 పాటశాలలకు 12.05 చిత్రసీమ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 మేడూరి నరసింహారావు: వీణ 1.30 ఎస్. పినాకపాణి: గాత్రం 2.10 చిత్రసీమ

సా:—5.30 ఎ. మాత్యూస్: పద్యములిమ్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 బాలమిత్ర 7.00 అనగ అనగ 7.15 ఇబ్రాహీమ్ 7.30 మీరుకోరిన పాటలు 8.00 ప్రసంగం 8.15 లలిత సంగీతం 8.30 ప్రసంగం 8.45 జాన పదగేయాలు 9.15 తాళవాద్య కచేరి 9.30 ఆ. భా. రూపక కార్యక్రమము 10.00 మేడూరి నాగేశ్వరరావు: వీణ 10.30 జనగణమన.

దరాబాద్ -బి

217.4 మీటర్లు

ఉ:—6.30 వందేమాతరం 7.05 విద్యార్థులకు 7.35 మంగళ సంగీత 7.50 ప్రణవం 8.00 పాశ్చాత్య సంగీతం 8.20 ఫిల్మ్ గానే 9.00 ఇయాల్

మ:—2.00 ఎ. మాత్యూస్ :వీణ 2.20 ఫిల్మ్‌గానే 2.50 సుగం సంగీత్

సా:— 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారత భర్తృహరి 7.50 ఈ వారం విశేషాలు 8.25 ఇయాల్ 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

విశాఖపట్నం 322.6 మీటర్లు

ఉ:— 6.00 నుండి 9—00 వరకు
మ:— 11.45 నుండి 2—30 వరకు

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.55 గోకుల నాద్యం 7.15 సంగీత శిక్షణ 7.45 సుబ్బన్న సంగీత్ 8.20 నాదస్వరం

మ:—11.45 పాటశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడి పంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 నాదస్వరం 2.10 చల్లపల్లి కృష్ణమూర్తి : గాత్రం

సా:— 5.30 హైదరాబాద్ వార్తలు 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.30 పదరస్ 6.45 చిత్రతరంగిణి 7.15 పంట సీమలు 7.45 యువ భారతి 9.15 లలిత సంగీతం 9.30 ఆ. భా. రూపక కార్యక్రమము 10.00 చల్లపల్లి కృష్ణమూర్తి : గాత్రం 10.30 జనగణమన.

మద్రాసు

416.7 మీటర్లు

ప్రజలకు మేలు చేకూర్చే పనులకు పెట్టుబడిదాన్లు నడుం కట్టాలి

కర్నూలులో శ్రీశైలం దేవస్థానం వారి సత్రం శంకుస్థాపన సభలో మంత్రుల హితవు

కర్నూలు నవంబరు 9· కర్నూలులో బస్సుస్టాండ్ సమీపంలో శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానం వారి సత్రానికి ఉపముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి మొన్న ఉదయం శంకుస్థాపన చేశారు.

ఈ సత్ర నిర్మాణానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

ఈ ఉత్సవంలో పాల్గొనుటకు తమకు సంతోషంగా వున్నదనీ స్వైహురాలు మహారాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులకు యిది బాగా సదుపాయంగా వుండగలదని ఆశిస్తున్నామనీ శ్రీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. యాత్రికులకు లాభార్జన దృష్టి లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయబడగలవని ఆశిస్తున్నామన్నారు.

మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ పి. జనిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనం కోసం యిటువంటి వాటిని వదాన్యులైన వ్యక్తులు నిర్మించాలనీ నిరుద్యోగులకు వేదనారికి ప్రయోజనకరం అయిన పరిశ్రమలలో ధనికులు తమ డబ్బును పెట్టుబడి పెట్టాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రం వచ్చి 25 ఏండ్లు అయినా అధికారులు ఏమీ మేలు సాధించలేదనే అభిప్రాయం వున్నదనీ ప్రజల మేలునకై పెట్టుబడిదార్లు పరిశ్రమలను ప్రారంభించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఫ్రాక్ సైఖరినలు బంగ్లాదేశ్ కాందిశీకులు వెల్లువ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయింది. ప్రజలు ఎట్టి తేడాలు పాటించకుండా సమైక్యం కావాలని ఆయన ఉద్బోధించారు. అమెరికాకు ఎంత సంపద వచ్చి పడుపాయాలు వున్నప్పటికీ అక్కడి ప్రజలకు ఏదో కొరత — అసంతృప్తి వుండనే వుందనీ ఎవ దేశం ప్రజల్లో వున్న కొద్దిలోనే సంతృప్తి వున్నదనీ పౌరసరఫరాల మంత్రిశ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ పేర్కొన్నారు. కరువు కాటకాలు గురి అయే రాయలసీమలో కూడా ప్రజలకు ఊరట కల్గించేందుకు శ్రీ శైలంలో ఎలక్ట్రికార్జునుడు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వరస్వామి వెలసి వున్నారనీ ఆయన అన్నారు.

శ్రీశైలంలో 6 పడకలతో ఒక అల్లోపతిక్ హాస్పిటలు అవసరం అని అంతకు ముందు మంత్రులకు స్వాగతం పలుకుతూ శ్రీశైలం దెవస్థానం బోర్డు అధ్యక్షుడు శ్రీ కె. సి. తిమ్మారెడ్డి అన్నారు.

రు 3స్నర లక్షల ఖర్చుతో డ్రైనేజి పథకం నిర్మాణం జరిపించాలని ఆయన కోరారు.

మ్యునిసిపల్ చెయిర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఇ. మాదన్న, శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి కూడా మాట్లాడారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ గోవిందరెడ్డి వందన సమర్పణ చేశారు.

హోమ్‌చంద్ ధర్మాసుపత్రికి ఉపముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

మొన్న ఉదయం ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, రు 1 లక్ష ఖర్చుతో, హోమ్ చంద్‌దేవ్‌చంద్ ట్రస్టు వారిచే ఇక్కడ నిర్మించబడిన ధర్మాసుపత్రి ప్రసూతి వైద్యశాలకు ప్రారంభోత్సవం జరిపారు. పట్టణంలోని ప్రజల ప్రయోజనార్థం కట్టబడిన యిటువంటి సంస్థలు, ఎంతో మేలు చేకూర్చగలవని అన్నారు.

హోమ్‌చంద్ ట్రస్టు వారి ఆదర్శాన్ని ధనికులైనవారు, పెట్టుబడిదార్లు అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. తాము పనివిలో ఉండబోయే అతి స్వల్పకాలంలో ప్రజలకు ఏదో మేలు చేయాలని అభిలషిస్తున్నామని అన్నారు.

మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ పి. జనిరెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక సంస్థల పేరిట వడ్డీవ్యాపారస్థులు పేదలవద్ద వడ్డీని తీసుకుంటున్నారనీ, ఇలాకాక, దేశ ప్రయోజనానికి తమ పంపదను వినియోగించాలని శ్రీ జనిరెడ్డి పేర్కొన్నారు.

హోమ్‌చంద్ ట్రస్టువారు చేసిన యీ ఉదారపూరితమైన చర్యకు, పౌర సురవరాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ తమ అభినందనలు తెలిపారు.

రాష్ట్రంలో క్లిష్ట ఆహారపరిస్థితిని ఎదుర్కోనుటకు,మహారాష్ట్ర,మైసూరుల నుండి బియ్యం తెప్పించుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. బియ్యంమిల్లు యజమానులు సహకరించని పక్షంలో అత్యవసర నిబంధనల చట్టం క్రింద చర్యలు తీసుకోగలమని మంత్రి హెచ్చరించారు.

కొరతకు గురిఅయే రాయలసీమలో ప్రజలు ఎక్కువగా ఆందోళన చేయటంలేదు కాని, వరి బాగా పండే కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలో, ప్రజలు ఆందోళన చేస్తున్నారనీ ఆయన విచారం వ్యక్తం చేశారు.

అంతకు ముందు శ్రీ చంద్రకాంత్‌షా స్వాగతం చెప్తూ, ప్రసూతి ఆసుపత్రిలో 12 పడకలు ఉంటవనీ, ఆసుపత్రిలో రోజూ నాల్గు గంటలు ఉదయం, సాయంకాలం పని చేస్తున్నారనీ తెలియజేశారు.

మునిసిపల్ చెయిర్మన్ శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కాంతీలాల్ షేవందన సమర్పణ చేశారు.

—:o:—

సమితికి చైనా ప్రతినిధివర్గం: న్యూయార్క్ రాక

న్యూయార్క్, నవంబరు 9: ఐక్యరాజ్యసమితిలో చైనా ప్రజా రిపబ్లిక్ ప్రతినిధివర్గానికి చెందిన ఆరుగురు సభ్యులు ముందుగా నిన్న ఇక్కడకు చేరుకున్నారు.

మిగతా వారు తర్వాత వస్తారు.

ఇక్కడి కెనెడీ విమానాశ్రయంలో భద్రత ఏర్పాట్ల కోసం రన్‌వే వద్ద, విమానాశ్రయ భవనంలోను 150 మంది పోలీసులను నియమించారు.

శ్రీ కోనసీమ హరిజన కార్మిక సహకార ఉత్పత్తి పారిశ్రామిక సంఘం

బండారులంకలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

అమలాపురం, నవంబరు 9: ఇక్కడకు వాల్కుమైల్ దూరంలోని బండారు లంకలో శ్రీ కోనసీమ హరిజన వడ్రంగం, నీచుకార్మికుల సహకారోత్పత్తి పారిశ్రామిక సంఘానికి (హరిజన్ కార్పెంట్రీ, ఫైబర్ వర్కర్స్ కో ఆపరేటివ్ ప్రొడక్షన్ ఇండస్ట్రియల్ సొసైటీ) ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి వెంట దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు, శ్రీ బి. ఎస్. మూర్తి ఎం. పి, జిల్లా పరిషత్ చెయిర్మెన్ శ్రీ సత్యనారాయణరావు, ఇంకా ఇతర అధికార అనధికారులుకూడా యిక్కడకు విచ్చేశారు.

సొసైటీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. నారాయణ, స్వాగత పత్రం సమర్పించారు. హరిజనులకు ఇండ్ల స్థలాలు మొదలైనవి మంజూరు చేయాలని అందులో కోరారు. కేవలం సొసైటీలు ప్రారంభించినందువలన నిరుద్యోగ సమస్య పరిష్కారం కాజాలదనీ అందరూ కష్టించి పని చేయటం అవసరమనీ ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

38 మంది హరిజనులకు ముఖ్యమంత్రి ఇండ్లస్థలాల పట్టాలను పంపిణీచేశారు. నిరుద్యోగులైన బి. ఎస్. సి. పట్టభద్రులకు రెండు స్ప్రేయర్‌లను, ఆగ్రి బడ్జెతులకు 56 పాత్రలను పంచియిచ్చారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి పత్రికలు అమలాపురానికి 10 మైళ్ళ దూరంలోని ముక్కామల వెళ్ళి అక్కడ ఒక అప్పర్ ప్రైమరీ పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేశారు. తుఫాను నివారణ సహాయనిధి మంచిరు 15 వేల ఖర్చుతో, యీ పాఠశాల నిర్మించబడింది. శ్రీ రామలింగరాజు అక్కడి సభకు అధ్యక్షులు. ముక్కామల సర్పంచి శ్రీ ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి ఉపన్యాసాన్ని స్వాగతం చెప్పి సన్మానపత్రం చదివారు.

భారతీయ సంస్కృతిని అభివృద్ధి చేసుకొనవలసిందిగా ముఖ్యమంత్రి పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఈ స్కూలు త్వరలో హైస్కూలు కాగలదనీ ఆశాభావాన్నిఆయన ప్రకటించారు.

సర్పంచ్ సత్యనారాయణ మూర్తి వందన సమర్పణ చేశారు. సర్పంచ్ సత్యనారాయణ మూర్తి, సదస్సులకు అందరికీ మధ్యాహ్నం విందు చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి కారులో రాజమండ్రి వెళ్ళారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు, ముక్కామలలో రు 8 వేల ఖర్చుతో నిర్మించబడిన పశు వైద్యశాలకు ప్రారంభోత్సవం చేశారు. మంత్రి శ్రీ రామలింగరాజు అప్పటి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. హనుమంతరావు డి. వి. ఓ., శ్రీ సోమసుందరం ప్రాంతీయ సహాయ డైరెక్టర్ కూడా సభలో పాల్గొన్నారు.

బంగ్లా శరణార్థులకోసం అమెరికానుంచి ప్రత్యేక విమానాలలో దుప్పట్లు భారతదేశానికి వచ్చాయి. సుమారు 260 టన్నుల బరువుగల ఈ దుప్పట్లను మొన్న బుధవారంనాడు కలకత్తా విమానాశ్రయంలో దింపుతున్నప్పటి చిత్రం

రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి కార్యక్రమాలు

నల్గొండ, నవంబరు 9: హరిజన, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎక్కువగా కృషి చేస్తున్నదనీ, గ్రామస్థులు తమ జీవన పరిస్థితిని మెరుగుపరచుకోడానికి శ్రమించి పని చేయాలని గిరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ కె. భిమ్‌రావు మార్యాపేట తాలూకా హుస్నాబాద్ లంబాడ తండా వద్ద ప్రసంగిస్తూ పేర్కొన్నారు. సమన్వయ పరిష్కారంలో తాము తప్పక తోడ్పడగలమని మంత్రి అన్నారు.

నల్గొండజిల్లాలో యింతవరకు 30 వేల ఎకరాల భూమిని హరిజనులకు, గిరిజనులకు పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు శ్రీ కె. వోబయ్య చెప్పారు. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ రైతులకు సహకరిస్తున్న తీరును ఆయన ప్రస్తావించారు.

సహాయ కార్యక్రమాలకు ఎక్కువ మొత్తాన్ని మంజూరు చేయవలసిన ఆవశ్యకత తమ సమితి అధ్యక్షులు శ్రీ సీతారామరెడ్డి వివరించారు.

డా. జి. హెచ్. వి, శర్మ శ్రీ తిరుమలరావు, శ్రీ ఇంద్రసేనరెడ్డిలు ప్రసంగించారు.

మంత్రి శ్రీ భిమ్‌రావు, జిల్లాకలెక్టరు శ్రీ కె. వోబయ్య, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జానకీరాజులు హుస్నాబాద్ లంబాడ తండాను దర్శించారు.

బి బి గూడెం

జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవడానికి ప్రభుత్వంవారు సమకూర్చిన అవకాశాలను వినియోగించుకోవలసిందిగా మంత్రి శ్రీ భీమ్‌రావు బిబిగూడెం లంబాడీ తండా నుద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు. జీవన పరిస్థితులలో సంస్కరణలు రావాలన్నారు. జిల్లాకలెక్టరు శ్రీ కె. వోబయ్య, డా. కె. ఎస్. స్వామిలు ప్రసంగించారు.

సహాయ కార్యక్రమాలకు ఎక్కువ మొత్తాలు మంజూరు చేయవలసిందిగా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి కోరారు.

శ్రీ ఎల్. పాండు, డా. శర్మ, శ్రీ శ్రీనివాసరావు, శ్రీ ఇ. గోపాలయ్యలు ప్రసంగించారు.

గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక గిరిజన జిల్లాలు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య సూచన

విశాఖపట్నం, నవంబరు 9 : గిరిజనులు అధికసంఖ్యలో ఉన్న ప్రాంతాలను చేర్చి గిరిజన జిల్లాలను ఏర్పాటుచేయాలనీ, ఆ విధంగా ఏర్పాటుచేయటం వలన వారిలో దేశభక్తి ఇనుమడించగలదనీ, అఖిలజాతి సేవక సంఘం అధ్యక్షులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య,ఇటీవల ఇక్కడ విలేకరుల సమావేశములో పేర్కొన్నారు.

గిరిజనుల శ్రేయ ఆర్థికాభివృద్ధికి నిర్దిష్ట మైన చర్యలను ఆయన విలేకరులకు సూచించారు.

ప్రస్తుతం అడవులలో ఉన్న అటవీశాఖ వారి నిబంధనలు గిరిజనులను వేధించేవిగాను, వారి ఆర్థిక జీవన విధానానికి అనుగుణంగాను ఉన్నవనీ శ్రీ రాఘవయ్య పేర్కొన్నారు.

హత్యాకేసులతో సంబంధం లేకుండా చేసే కారణాల మూలంగా, ఖైదులలోఉన్న గిరిజనులను క్షమించి, వదిలేయాలనీ, ఖైదీలుగా ఉంటున్న కుటుంబ పోషకులైన గిరిజన కుటుంబాలకు కుటుంబ పింఛనులను ఇవ్వాలనీ శ్రీ రాఘవయ్య వాదించారు. 70 ఏళ్లు, అంతకు మించిన వయస్సు గల ఖైదీలను విడుదల చేయాలనీ, ఆయన కోరారు.

గిరిజనులలో తాము కూడా ప్రాముఖ్యం గలవారమనే భావం కలిగించేందుకు కృషి జరగాలని ఆయన చెప్పారు. ప్రభుత్వపులో సైతం (కేడర్) ఉద్యోగాలలో వారిని చేర్చుకోవాలని ఆయన సూచించారు.

శ్రీకాకుళంలో 11వ భారతీయ ఆదిమజాతి మహాసభ జరుగగలదనీ, రాష్ట్రపతి శ్రీ గిరి ప్రారంభోత్సవం చేయగలరనీ ఆయన తెలియజేశారు. (స్వ. వి.)

రఘునాథపాలెం గిరిజన కాలనీ

ఖమ్మం, నవంబరు 8 : రఘునాథపాలెంలో గిరిజన కాలనీకి గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ కె. భిమ్‌రావు శంకుస్థాపన చేశారు. 138 లంబాడీలు, ఎరుకలు, వడ్డెర కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇస్తారు. ఇందు నిమిత్తము సాంఘిక సంక్షేమ శాఖ పదకొండు ఎకరాల భూమి సంపాదించింది.

జిల్లాకలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి ప్రసంగించారు. రఘునాథపాలెంలో సహాయ కార్యక్రమాల చేబూనుతామని శ్రీ ఆర్. భువన సుందరరెడ్డి చెప్పారు. మరిన్ని సహాయ కార్యక్రమాలు మంజూరు చేయాలని, గ్రామాలలో దుకాణాలు అదనంగా ప్రారంభించాలని శాసనసభ్యుడు శ్రీ రజబ్‌అలీ అన్నారు.

శాసనానికి కట్టుబడి ప్రజల నడవడి

అమలాపురంలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(స్వకీయ విలేఖరి)

అమలాపురం, నవంబరు 9: అన్నులపై పరిమితి విధింపు విషయం ప్రస్తావిస్తూ ప్రతివారు శాసనానికి కట్టుబడి ఉండివానిని అనుసరించాలన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వ్యక్తపరచారు.

సక్రమమైన విమర్శను ప్రభుత్వం స్వీకరించగలదన్నారు. బోధన భాష విషయం ప్రస్తావిస్తూ, తాను ఆంగ్లభాషకు శత్రువును కానని, ప్రభుత్వం జాతీయ విధానాన్ని అనుసరిస్తున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు విదితం చేశారు. భాషా ప్రాతిపదికగా రాష్ట్రాల విభజన జరిగినందున మాత్రం భాషను ప్రోత్సాహపరచవలసి ఉందన్నారు. రాష్ట్రాలలోగాని, అఖిలభారత స్థాయిలోగాని ఉద్యోగాల విషయంలో తల్లిదండ్రులకు విద్యార్థులకు ఎలాంటి అనుమానాలు ఉండ నవసరం లేదన్నారు.

అమలాపురం వ్యాయవాద సంఘంవారు సమర్పించిన వినతిపత్రానికి ముఖ్యమంత్రి సమాధానం చెప్తూ పై విధంగా పేర్కొన్నారు.

అవసరమైతే అదనపు న్యాయస్థానాలు ప్రారంభిస్తామని చెప్పాడు. కొత్తగా కోర్టు పెట్టే విషయం, కొత్త పేటజూరిస్‌డిక్షన్ అమలాపురంలో జేర్చే విషయం నిర్ణయం తీసుకోవడానికి హైకోర్టుతో సంప్రతిస్తామన్నారు.

లాభనష్టాలు లేని విధంగా కోర్టు లావాదేవీల నిర్వహణను నడుపాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

అమలాపురం వ్యాయవాద సంఘం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సందర్శించినప్పుడు సంఘ అధ్యక్షుడు శ్రీ బి. వి. అచ్యయ్యశాస్త్రి స్వాగతం చెప్పారు. స్వాగత పత్రం సమర్పించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. ఎస్. మూర్తి, జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మూలకొండయ్య, శాసన సభ్యులు శ్రీ కె. ప్రభాకరరావు, శ్రీ బి. వి. రమణయ్య తదితర అధికార అనధికార ప్రముఖులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

ఆంధ్రపత్రిక

మద్రాసు & విజయవాడ

చందాదార్లకు, న్యూస్ ఏజెంట్లకు విజ్ఞప్తి

గత రెండు దశాబ్దాలుగా పత్రికల ఉత్పత్తి ఖర్చులు, న్యూస్ ప్రింటు ధరలు, రవాణా ఖర్చులు బాగా పెరిగినవి. వార్తాపత్రికలు తమ బాధ్యతలను సంతృప్తికరంగా నెరవేర్చుటకుగాను అవసరమగు మేరకు ధరలుపెంచడం జరిగినది.

భారత ప్రభుత్వంకూడా ఈనెల 15వ తేదినుండి (15—11—1971) ప్రతి బకటికి 2 పైసలు చొప్పున ఎక్సైజ్ సుంకం (Excise Duty) విధించినది. గనుక తేది 15—11—71 మొదలు ఆంధ్ర పత్రిక, ఆంధ్రసచిత్రవారపత్రిక రేట్లు ఈ క్రింది విధంగా మార్చవలసివచ్చినది.

దినపత్రిక విడిప్రతి	... 18 పైసలు
ఆదివారపు సంచిక	... 20 పైసలు
ఆంధ్రసచిత్రవారపత్రిక	... 50 పైసలు

కొత్త చందా వివరాలు (దినపత్రిక ఆదివారం సంచికతో సహా)

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఆంధ్రపత్రిక		
సంవత్సర చందా ...	64_50	73_00
అర్ధ సంవత్సరం ...	32_25	36_50
మూడు మాసములు ...	16_50	18_25
నెలకు ...	5_50	6_25
ఆంధ్ర సచిత్ర వారపత్రిక (తేది 26—11—71 సంచిక మొదలు)		
సంవత్సర చందా ...	26_00	34_00
అర్ధ సంవత్సరం ...	13_00	15_00
మూడు మాసములు ...	6_50	7_00

మా పాఠకులు, పత్రికాధిపతులకు పై మార్పును గమనించి తమ చందా పైకమును పై విధముగా చెల్లించి ఎప్పటివలె తమ సహకారాన్ని అందజేయగలరని కోరుచున్నాము. మా న్యూస్ ఏజెంట్లు కూడా పై విజ్ఞప్తిని గమనించగలరు.

గమనిక:—ప్రస్తుత చందాదార్లు పైకమును తేది 15—11—1971 లోపు కొత్త చందా రేట్లు కనుగుణంగా చందా గడువును సవరించగలము.

Excise Duty 2 పైసలమీద న్యూస్ ఏజెంట్లకు కమిషన్ ఇవ్వబడదు.

జనరల్ మేనేజరు,
ఆంధ్రపత్రిక.

రాయలసీమలో మైనర్ ఇరిగేషన్ పనులు

సకాలంలో పూర్తి చేయాలని మంత్రి శ్రీ వాసుదేవరావు విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 9 : మైనరు ఇరిగేషను పనులను సకాలంలో పూర్తి చేయాలనీ, వాటికి కేటాయించిన సొమ్ము వ్యయం అలోచిత విధంగా చూడాలని ఇరిగేషన్ సమాచార శాఖామంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావుచెప్పారు. రాయలసీమ జిల్లాలకు చెందిన పి. డబ్లు. డి. అధికారులు, అధికారుల సమావేశంలోఆయన ప్రసంగించారు.

మామూలు ప్రణాళిక కింద మైనర్ ఇరిగేషన్‌ల పనులకు కేటాయించినది రు.52 లక్షలు. గ్రామీణ ప్రాంతాల కార్యక్రమం కింద కేటాయించినది రెండు కోట్ల రూపాయలు. కర్నూలు, అనంతపురం, ఒంగోలు, చిత్తూరు, కడప జిల్లాలకు ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించినది కోటి రూపాయలు.

పి. డబ్లు. డి. జాయింటు కార్యదర్శి శ్రీ ఎం. శంకర సుబ్రమణ్యం, పిఏ ఇంజినీరు శ్రీ గోపాలన్, అనంతపురం సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ ఎం. హనుమంతరెడ్డి, నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ శివరామరెడ్డి, కర్నూలు, ఒంగోలు,నెల్లూరు,చిత్తూరు కడప, అనంతపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సమావేశానికి హాజరయినారు. (స్వ. వి.)

జగన్నాథపురం హరిజనకాలనీ

నరసాపురం, నవంబరు 9 : పోడూరు మండలంలోని జగన్నాథపురం, కమీం గ్రామాలలో హరిజన కాలనీలకు మంత్రి శ్రీ మూర్తిరాజు ప్రారంభోత్సవం చేశారు. సభకు మాజీ మంత్రి శ్రీ డి. వెంకటమాట్లు అధ్యక్షత వహించారు.

జెన్నూరు గ్రామంలో సాంఘిక సంక్షేమ శాఖ స్వాధీనం చేసుకున్న 86 యిళ్ల స్థలాలకు పోడూరు రెవిన్యూశాఖకి చెందిన 27 యిళ్ల స్థలాలకు మంత్రి మూర్తిరాజు పట్టాలు ప్రదానం చేశారు.

పోడూరు మండల అధ్యక్షుడు శ్రీ ఆలపాటి సత్యనారాయణరాజు పబ్లిక్ కార్యకర్తలు శ్రీ టి. వి. ఆనందకుమార్ తహశీలుదారు శ్రీ పి. కృష్ణారావులు యీ ఉత్సవంలోపాల్గొన్నారు.(స్వ.వి)

ఆదర్శ నారీమణి కొండా పార్వతీదేవి

షష్ట్యబ్ది పూర్తి సభలో ఎన్. జి. రంగా ప్రభృతుల ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు,నవంబరు 9· ప్రముఖ సంఘం సేవకురాలు, ఆదర్శిక మహిళాభ్యుదయవాది కృషి చేస్తున్న శ్రీమతి కొండా పార్వతిదేవి షష్ట్యబ్ది పూర్తి మహోత్సవం ఇక్కడ వినతి ఖ్యాతులు సంఘం ఆధ్వర్యాన ఘనంగా జరిగింది. స్వతంత్ర పార్టీ వాయకులు శ్రీ ఎన్. జి. రంగా అధ్యక్షత వహించారు. తొలుత డాక్టర్ కాసరనేని జయప్రదాంబ స్వాగతం చెప్పారు.

శ్రీ ఎన్. జి. రంగా మాట్లాడుతూ శ్రీమతి పార్వతిదేవి దేశ సేవకు తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఆమె తన తండ్రి స్వర్గీయ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారిని ఆదర్శంగా తీసుకుని నిరవధికంగా మహిళా సమాజ కళ్యాణానికి యావచ్ఛక్తిని వినియోగిస్తున్నారని శ్రీ రంగా పేర్కొన్నారు. స్వార్థ త్యాగం చేసే నారి సంస్కృతిని పోతున్నందుకు అయన ఆందోళన వెలిబుచ్చారు. ప్రజా సేవ చేయటం స్త్రీలతరంగా పరిగణింపబడే వాతావరణం ఏర్పడినందుకు ఆయన సంతోషం వెలిబుచ్చారు. శ్రీమతి పార్వతిదేవి తమ తండ్రి గారి అడుగుజాడల్లో నడవ అందరి ఆదరాభిమానాలను చూరగొన్నారని శ్రీ రంగా ప్రశంసించారు. శ్రీమతి పార్వతీదేవి ఆదర్శ నారీమణి, కర్మయోగిని అని శ్రీ రంగా అభివర్ణించారు. అటువంటి వారు సమాజంలో అరుదని ఆయన అన్నారు.

సుప్రసిద్ధ కవయిత్రి శ్రీమతి కనపర్తి వరలక్ష్మమ్మ సభను ప్రారంభిస్తూ మహిళాభ్యుదయానికి శ్రీమతి పార్వతిదేవి చేస్తున్న కృషి నిరుపమానమైనదని ప్రస్తుతించారు. స్వర్గీయ వెంకటప్పయ్య పంతులు గారు స్త్రీజనాభ్యుదయానికి చేసిన సేవకు గుంటూరుకోవి శారదానికేతన్ తార్కాణమని శ్రీమతి వరలక్ష్మమ్మ పేర్కొన్నారు. బాల్యం నుండి శ్రీమతి పార్వతీదేవి ప్రజాసేవ పట్ల ఆసక్తి మూపారిని శ్రీమతి వరలక్ష్మమ్మ పేర్కొంటూ ఆశీర్వదించారు.

కరుణశ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి మాట్లాడుతూ ఆంధ్ర, ఆంగ్ల, హిందీ భాషల్లో శ్రీమతి పార్వతీదేవి పైతుష్యాన్ని శ్లాఘించారు. కవి నిటనే ఆమె స్వర్గీయ మాతాలల్లదేవి మహా ప్రశంసలకు పాత్రమయ్యారని అన్నారు.

శాసనసభ్యులు శ్రీ పానిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, శ్రీమతి పార్వతీదేవి నిర్విరామంగా స్త్రీల అభ్యుదయానికి పాటుపడుతున్నారని నీరాజనాలర్పించారు.

శ్రీమతి భారతీదేవిరంగా, శ్రీ అమరేంద్ర ప్రసంగించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ బలహీన సంఘ అధ్యక్షురాలు శ్రీమతి చేల్‌బ్రమ్మ శ్రీమతి పార్వతీదేవికి దుశ్శాలువ మాతవ పత్రాలను ఇచ్చి సత్కరించారు. పలు మహిళా సంఘాల వారు శ్రీమతి పార్వతీదేవికి పుష్పహారములు, సన్మానపత్రములు సమర్పించారు.

శ్రీమతి పార్వతీదేవి తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞత తెల్పారు.

అవును—
శాలోఫెన్
బాధానివారిణి మాత్రలు
తలనొప్పి, పళ్లు, పంటినొప్పి,
ఒళ్లునొప్పులనీ
వెంటనే పోగొడ్తాయి
శాలోఫెన్‌లోని పౌషధాలు డాక్టర్లు సిఫార్సు చేసినవే!
శాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు.
ఆది అమృతాంజన్ లిమిటెడ్‌వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.
FDSAS166412

మైసూరు రాష్ట్రం లాటరీ ఫలితాలు

1971 నవంబరు 7వ తేదీ జరిగిన 25వ డ్రా ఫలితాలు

"DW" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 — 1305835
SECOND PRIZE: Rs. 50,000 — 1995747
THIRD PRIZE: Rs. 10,000 — 1919837
FOURTH PRIZE: Rs. 5,000 — 1943826
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) — 1546491 1583750 1697978 1741581 1915803
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each Ticket ending with the last five digits — 54329 54516 64628 72896 72846
SEVENTH PRIZE: Rs. 100 (Number of prizes: five hundred) Each Ticket ending with the last four digits — 4275 4439 6699 6821 8641
EIGHTH PRIZE: Rs. 50 (Number of prizes: One thousand) Each Ticket ending with the last three digits — 162

"DX" SERIES
FIRST PRIZE: Rs. 1,00,000 — 1361189
SECOND PRIZE: Rs. 50,000 — 1249062
THIRD PRIZE: Rs. 10,000 — 1846089
FOURTH PRIZE: Rs. 5,000 — 1250770
FIFTH PRIZE: Rs. 1,000 (Number of prizes: Five) — 1078426 1199601 1272427 1329[illegible] 1978540
SIXTH PRIZE: Rs. 500 (Number of prizes: Fifty) Each Ticket ending with the last five digits — 26064 36333 51760 54495 73842
SEVENTH PRIZE: Rs. 100 (Number of prizes: Five hundred) Each Ticket ending with the last four digits — 1203 1994 3011 5385 9893
EIGHTH PRIZE: Rs. 50 (Number of prizes: One thousand) Each Ticket ending with the last three digits — 232

K. M. BEARY, Director, Mysore State Lottery.

1971 నవంబరు 21 వ తేదీన మాండ్యయందు జరుపబడు 26 వ డ్రా ప్రకటన
రు. 6 లక్షలు (బహుమతులుగా యివ్వబడును)
మొదటి బహుమతి రు. 1 లక్ష (ఒక్కొక్క సీరీస్‌లోను)
ఒక టిక్కెట్టు వెల రు. 1/— మాత్రమే
రెండవ బహుమతి రు. 50 (ఒక్కొక్క సీ[illegible])

మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
(లాటరీ డివిజన్)
"హరివిలాస్", 38, కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు-12. టెలిఫోన్ : 26719
బ్రాంచీలు: బొంబాయి: అరుణ చేంబర్స్, జార్జిరోడ్ మెయిన్ రోడ్, బొంబాయి-34. టెలిఫోన్ : 377782
న్యూ ఢిల్లీ: 10A. గోవింద్ మార్కెట్, "కాపర్ లాక్", క్నాట్‌ప్లేస్, న్యూ ఢిల్లీ-1
మద్రాసు: 35/37, తంబుచెట్టి వీధి, మద్రాసు-1. టెలిఫోన్ : 23692

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. అష్టమి 1971వ సం. నవంబరు 10 బుధవారం రాహు: బ. అష్టమి : వ. 3.05, ఆశ్రేష : వ. 3.24, వర్జ్యం: తె. 4.32 మొదలు— 1971వ సం. నవంబర్ 11 గురువారం గౌరీపూజ బ. నవమి: వ. 5.00, మఘ: వ. 5.46, శేష వర్జ్యం: ఉ. 6.20 వరకు, వర్జ్యం రా. 2.43 మొదలు 4.30 వరకు.

ఆంధ్రపత్రిక

ఒక్కటేయని యొనరించిన
నకుల దుష్ప్రియము తన మనంబునకగు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. కార్తీక బ. అష్టమి
బుధవారం

మూడు ప్రాంతాల ఆలోచన

—o—

ఆంధ్రప్రదేశ్ చరిత్రను చూస్తుంటే, ఆశ్చర్యం వేస్తుంది. ఈ రాష్ట్రం ఇట్లా ఏర్పడిన [illegible]త కాలానికి ఒకరకం ఉద్యమం మలుదేరింది. దానిని తెలంగాణా [illegible]యమం అన్నారు. ఆంధ్ర, తెలం[illegible]లుగా అప్పుడు అధికారంలో [illegible]నవారు ఆలోచనలు ప్రారంభిం[illegible]మ. అభివృద్ధి సాధన అంతవరకు [illegible]తే అటువంటి ఆలోచనలే [illegible]లేదు. అదేవిధంగా అభి[illegible] విషయాలకు సంబంధించి [illegible]కు రాష్ట్రాని సర్కారు, [illegible]మ, తెలంగాణాలు అనుభావ [illegible] అనుకొని, ఆవిధంగా [illegible] సాధనకు పూనిక వహించ [illegible]రాడా తప్పులేదు. ఎందు[illegible]కీ, ఆయా ప్రాంతాల [illegible] పరిస్థితులు, వాతావరణ [illegible]క్కుక్కవిధంగా ఉండవు. [illegible]యా ఏకమైన అభివృద్ధి [illegible]న భావానికి వ్యాప్తి [illegible]న్నారు. [illegible] తాము పరిపాలనా విషయం [illegible]రువా ప్రజలకు రాజ్యాంగం [illegible], శాఖల విషయంలోను [illegible]జ్యాంగ విషయంలోను [illegible]కూడా చేసే అప్పుడు ఒక్క [illegible]మరుకుగా పరివ్యాప్తి అర్థం [illegible]అన్నారు. ఆలోచించవలసి [illegible] కేంద్ర [illegible]తులలో నా[illegible]ఖుణాల కింగించినప్పుడు రాష్ట్ర [illegible]కింద, పరికేంద్ర ప్రభుత్వం [illegible]లకు విన్నిబడుతున్న ఆదేశా[illegible] నిజాంసాగ ఈ అతివ్యాప్తి [illegible] విజాంసొక లక్షణం ఎట్లా [illegible]న్నది అర్థం అవుతున్నది. [illegible] ఉద్యోగాల విషయం రెండు [illegible]లమధ్య వివాదంగా ఉంటు[illegible] ఇప్పుడు ఈ వచ్చినట్లు [illegible]నుతున్న ఆదేశాలే నిజమైతే [illegible]ండ్ టికీ ఇంకో ముక్క [illegible]తడుయిన్నది. ఇంకోవిధంగా [illegible]ం లేదు ముల్కీ వాదం [illegible]క్కో భావస్థితాలైన మూడు [illegible] అనుసరించవేయబడు[illegible] సంవత్సర్థం. అనగా ఇప్పుడు [illegible] అమ్యతరెడ్డుదులైన చోట్ల [illegible] తూమతున్నవారు ఏ రక[illegible] అమలుగులు స్థూర్తాలకు లోను [illegible]తకోటి [illegible]దని ఇంపోదో వాటిని విస్త[illegible] దుర్బుద్ధిమకు, సర్కారు [illegible]వార్లలోడా పట్టిస్తారన్న [illegible]పెచ్చంచ [illegible]నిశుంజనా రాష్ట్రం యొక్క [illegible] జిల్లాధ్యేయానికి, లక్ష్యా[illegible]రులు [illegible] అనుకూలమైన [illegible] ప్రభుత్వానికి [illegible] ఉన్నా రన్నా దృష్టిస్తుందో ఎవ[illegible] తాపించుకోవలసి [illegible] తప్పం[illegible] పచ్చి [illegible] తలతుంత్రి శ్రీ నరసింహా [illegible] వారికి తాము అత్యంతమంత్రి[illegible]తున్నామని తెలియ్యా మ[illegible] రెడ్డి నేదొక ప్రటనలో [illegible]యిల [illegible] ఉస్మానియా అనుపత్రి ఒక [illegible] నెం. 31775 గా తెలియాంతా [illegible]

అలు న్యాయం చేకూర్చడమే తమ ధర్మం అయినట్లు పేర్కొన్నారు. అయితే ఆ న్యాయంయొక్క స్వరూపాన్ని వారు వివరించలేదు. అయితే హైదరాబాదులో ఆంధ్ర ఉద్యోగుల స్థితిగతులను గురించి ఆంధ్ర సిబ్బంది సంయోజన సంఘం వ్యక్తంచేసి ఉన్న అభిప్రాయాలు ఈ సందర్భంలో పరిశీలించదగినవిగా ఉన్నాయి. ఆంధ్ర ఉద్యోగులు హైదరాబాదు నగరంలో విద్యా సౌకర్యాలుగాని, ఉద్యోగ సౌకర్యాలుగాని ఏమాత్రం లేకుండా నిత్యాసుభద్రతలేని స్థితిలో ఉన్న విషయాన్ని ప్రజలు, శాసన సభ్యులు గుర్తించాలని ఆ సంఘం విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు రాష్ట్రాన్ని పరిపాలనా విషయకంగా మూడు ముక్కలుగా ఆలోచన చేస్తే, తక్కిన ప్రాంతాలలో గూడా ఇదే రకమైన పరిస్థితి ఏర్పడదనివెక్కడ ఉంది? మరి ఈ పరిస్థితి తెలుగు ప్రజలు అందరి ఐకమత్యమునకు దారి తీస్తుందా?

చూడగా చూడగా మన రాష్ట్రం "త్రిపుటి"లాగా తయారవుతున్నది. ముఖ్యమంత్రి పద్ధతి గురించి ఇటీవల కర్నూలులో సమాచార మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు వివరించినట్లు చెప్పబడుతున్న వర్ణనను బట్టి గూడా ఇక్కడ ఏదో వేదాంత ధోరణి ఉన్నదా అనిపిస్తుంది. రాష్ట్రం అంతా ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నదని, అయన పార్టీలకు, వర్గాలకు అతీతుడని శ్రీ వాసుదేవరావు అన్నట్లు అక్కడ ఉంది. ఈ అతీత వాదం బాగా ఉంది గాని, అది ఔదాసీన్యానికి గుర్తు. అంతేగాక ఇది పూర్వపు నాయకత్వానికి ఆ అతీతదృష్టి లేదని, అది పార్టీలకును, వర్గాలకును కొట్టుకుపోయిందని అన్న ఒక విపరీతార్థ స్ఫూర్తిగూడా ఈ మాటలలో ధ్వనిస్తున్నది.

ఈ విషయాలను అట్లా ఉంచినా, రాష్ట్రం అంతటి శ్రేయమే ఇచ్చట ముఖ్యం అయినప్పుడు, పార్టీలకు, వర్గాలకు అతీతమైన పద్ధతిలో వ్యవహారం జరుగుతున్నప్పుడు — ఆ వ్యవహారంలో ఖండదృష్టి — అనగా సర్కార్లు, రాయలసీమ, తెలంగాణా అన్న పద్ధతి దృష్టి — పరమార్థాన్ని సాధించడానికి ఉపకరణం కాగలుగుతుందా? ఇచ్చట ఆలోచనలు అఖండ దృష్టితోను, అద్వయ దృష్టితోను జరగవలసిన స్థితిఉంది. వ్యవహారంలోనేగాక, పరమార్థంలో గూడా ఈ ఆలోచన అట్లాగే జరగాలి. వ్యవహారంలో త్రిపుటి పద్ధతి పరమార్థంలో ఐకమత్య సాధనగా పరిణమిస్తుందా? ఇది ఇచ్చట చేయవలసిన అసలు ఆలోచన. కాని ఇచ్చట ఇప్పుడు ఆలోచనలు తద్భిన్నంగా సాగుతున్నాయని చెప్పడానికి— ఈ మూడు ఖండాల వాదమే ఉపపత్తిగాపరిణమిస్తుంది. ఖండభావానికి అతీతంగా ఆలోచించినప్పుడే అఖండస్థితి, తెలుగుప్రజల యొక్క శ్రేయస్సును గురించిన అఖండభావము సముత్పన్నం అవుతాయి.ఇట్టిది కాని ఖండదృష్టిలో రాజకీయం ఉంటే ఉండవచ్చు గాని, శ్రేయంమాత్రం లేదు.

—o—

సదర్, దక్షిణ ఢిల్లీ పార్లమెంటరీ నియోజక వర్గాల బాలట్ పత్రాలు

ఢిల్లీ హైకోర్టు తనిఖి

న్యూఢిల్లీ, నవంబరు 9 : దక్షిణ ఢిల్లీ, సదర్ పార్లమెంటరీ నియోజక వర్గాల నుంచి గత ఎన్నికలలో పోటీ చేసి ఫాడిపోయిన జన సంఘం అభ్యర్థులు శ్రీయుతులు కె. ఎల్. గుప్తా, జలరాజ్ పురోహిత్‌లు తెచ్చిన ఎన్నికల దావాల విచారణ సందర్భంగా నిన్న ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ ఆంజ్లే ఆ నియోజనవర్గాల బాలట్ పత్రాలను తనిఖీచేశారు.

దరఖాస్తుదారులు న్యాయ [illegible]భూతఅడ్డాలు, అట్రాక్టివ్ లీఫ్‌లెట్ తెలిపాల యుంత్రం, తదితర యుంత్రాల సహాయంతో [illegible] న్యాయమూర్తి ఆ పత్రాలను పరింత జాగ్రత్తగా పరిశీలించవచ్చు.

సదర్, దక్షిణ ఢిల్లీ నియోజక వర్గాలనుంచి ఎన్నికైన కొత్త కాంగ్రెసు అభ్యర్థులు శ్రీయుతులు ఎ. ఎస్. చాలా, ఆశిభూషన్ పెట్టుకున్న అప్పీల్ దరఖాస్తులను సుప్రీం కోర్టు తరస్కరించాక, మరుక్షణ కొన్ని బాలట్ పత్రాలను తనిఖీ చేయవలసిందిగా సుప్రీం కోర్టు ఆదేశించింది.

ఎన్నికల ఫలితాలను శ్రీయుతులు గుప్తా, పురోహిత్ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేశారు. పేర్కొనటం సక్రమం కాదు, అని పిటీషనర్లో వాదించారు.

ఈ వాదనలు ఆధారంగా ఢిల్లీ భూకమతాల (గరిష్ట పరిమితి) చట్టం 1960 రాజ్యాంగ విరుద్ధం అని చెప్పి కొట్టి వేయాలని వారు కోరారు.

పలస వచ్చేవారి సంఖ్యను అదుపులో పెట్టే కొత్త పద్ధతి

పలస చట్టానికి ఇప్పుడు రాష్ట్రపతి ఆమోదం లభించింది. దాని యిందులోని నిబంధనలలోనుంచి ఒక్కటి భాగం వచ్చే సంవత్సరంలో దాని అమలులోకి రాదు.

పలస వచ్చే వారిని ఒకే పద్ధతితో పెట్టడానికి ఉద్దేశించిన ఈ చట్టం కామన్‌వెల్త్ దేశాలకు గల ప్రత్యేక సంబంధాన్ని గుర్తించి ఉన్నది.

చట్టం ప్రకారం ఇదివరకే బ్రిటన్‌లో స్థిరపడిన కామన్‌వెల్త్ పౌరులను ఈ చట్టం బాధించదు. స్థిరపడే నిమిత్తం కాకుండా బ్రిటన్‌కు వచ్చే కామన్‌వెల్త్ పౌరుల స్థితి ఇందుకు ముందున్నట్టే ఉంటుంది.

బ్రిటన్‌లో ఉంటున్న కామన్‌వెల్త్ పౌరులందరికీ, పోట చేసే హక్కు, రాజకీయ సదుపాయం పోటీ చేసే హక్కుతో సహా యునైటెడ్ కింగ్‌డమ్ పౌరులకుండే పౌర హక్కులన్నీ ఉంటవి.

ఈ చట్టం వల్ల వచ్చే పెద్ద తేడా యిది : ఉద్యోగం కోసం బ్రిటన్‌కు వచ్చేవక్కలో శాశ్వతంగా స్థిరపడే హక్కు వారంతటది లభించదు, కామన్‌వెల్త్ పౌరులకు.

ఇకముందు ఉద్యోగం నిమిత్తం బ్రిటన్‌కు వచ్చే కామన్‌వెల్త్ పౌరులు నిర్దిష్టంగా ఫలానా ఉద్యోగం 12 నెలలు ప్రారంభంలో చేసే ఉద్యోగానుమతి పత్రాలను పొందవలసి వుంటుంది. అట్టి అభ్యర్థి తరపున ఈ అనుమతి పత్రాన్ని అతను బ్రిటన్‌కు రాకముందు, ఉద్యోగ పోకర్యాల శాఖనుంచి అతనికి ఉద్యోగం ఇవ్వబోయే యజమాని తీసుకుంటాడు.

బ్రిటన్‌కు వచ్చే కామన్‌వెల్తు పౌరుడు ఒకసారి ఒక ఉద్యోగంలో చేరిన తరువాత ఉద్యోగ పోకర్యాలశాఖ అనుమతితో మాత్రమే ఆ ఉద్యోగంలోనుంచి మరొక ఉద్యోగంలోకి మారే వీలుంటుంది. అయితే అతని నివాస స్థలి విషయంలో మాత్రం ఎట్టి నిబంధనలూ ఉండవు. ఆ విధంగా ఒక సంవత్సరం ఒక ఉద్యోగంలో పని చేసిన తరువాత అదే ఉద్యోగంలో మరొక సంవత్సరం పనిచేసేందుకు అనుమతించవలసిందిగా దరఖాస్తును చెయ్యవచ్చు. ఆవిధంగా నాలుగు సంవత్సరాలు అనుమతితో బ్రిటన్‌లో ఉన్నతరువాత తను బ్రిటన్‌లో నివసించడానికి అవరోధంగా ఉండే నిబంధనలన్నింటినీ రద్దుచెయ్యవలసిందిగా దరఖాస్తు చెయ్యవచ్చు.

బ్రిటన్‌కు వచ్చే కామన్‌వెల్త్ పౌరులు తమ స్థిరపడే — పోలీస్‌ల వద్ద నమోదు చేయించుకోవలసిన అవసరం లేదు. కొన్ని రకాల కామన్‌వెల్త్ పౌరులు తమ స్థిరపడే పోలీస్‌ల

శ్రీ పీటర్ బ్రేజియర్

వద్ద నమోదు చేయించుకోవడం అవసరమే. వదత్తిని ప్రవేశ పెట్టాలని తొలుత అనుకున్నారు. దాని ఆ పద్ధతి గురించి చాలా విమర్శలు వచ్చినవి, బిల్లుమీద పార్లమెంట్‌లో చర్చ జరిగినప్పుడు కామన్‌వెల్త్ పౌరులు తమ స్థిరపడే పోలీస్‌లవద్ద నమోదు చేయించుకోవలసిన అవసరంలేదని ప్రభుత్వం ఇప్పుడు నిర్ణయించింది.

[illegible]తి ందికి మినహాయింపు

ఉద్యోగం కోసం బ్రిటన్‌కు వచ్చే కొన్ని రకాల పౌరులకు ఉద్యోగానుమతి పత్రా లవసరంలేదు. బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగంలో పనిచెయ్యడానికి వచ్చే వారికి విదేశ ప్రభుత్వాల తరపున పనిచెయ్య డానికి, బ్రిటన్‌కు వచ్చే వారికీ, బ్రిటన్‌కు సభ్యత్వం ఉన్న అయిక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలలో పనిచెయ్యడానికి బ్రిటన్‌కు వచ్చే వారికీ ఈ మినహాయింపు సౌకర్యం వర్తించుతుంది.

ఉద్యోగ పదవులలో చేరే నిమిత్తం బ్రిటన్‌కు వచ్చే కామన్‌వెల్త్ డాక్టర్లకూ దంత వైద్యులకూ కూడా ఉద్యోగానుమతి పత్రాలవసరం లేదు.

చూచే నిమిత్తం బ్రిటన్‌కు వచ్చేవారికీ, యాత్రికులకూ, విద్యార్థులకూ ఇప్పటి యట్టిట్టే ఇక ముందుకూడా వర్తించుతవి.

భార్యలూ, 18 సంవత్సరాలలోపు వయస్సు పిల్లలకూ, ఆ కుటుంబ పెద్దకు వర్తించే ప్రవేశ నిబంధనలే వర్తించుతవి. బ్రిటన్‌లో స్థిరపడిన కామన్‌వెల్త్ పౌరుల విూద ఆధారపడే కామన్ వెల్త్ పౌరులకు ఇప్పటి నిబంధనలే వర్తించుతవి.

యునైటెడ్ కింగ్‌డమ్‌లో లేదా దాని వలసలలో జన్మించిన కారణంగా లేదా దత్తు పోయిన కారణంగా, నమోదు చేసుకున్న కారణంగా లేదా తండ్రి లేదా తాత బ్రిటన్‌లో జన్మించిన కారణంగా, లేదా బ్రిటిష్ పౌరసత్వం పొందిన తాత తండ్రులున్న కారణంగా యునైటెడ్ కింగ్‌డమ్ పౌరసత్వం పొందిన వారు యదేచ్ఛగా బ్రిటన్‌కు వచ్చి వెళుతూం డవచ్చు. తమ ఇష్టం వచ్చినట్లు బ్రిటన్‌లో ఉద్యోగం చేసుకోవచ్చునని ఈ చట్టం అంటున్నది.

ఇటువంటి కామన్ వెల్త్ పౌరులు కాక, లేదా అయిర్‌లెండ్ పౌరులూ కాక, అయిదు సంవత్సరాలు బ్రిటన్‌లోనివసించే కామన్‌వెల్త్ పౌరులు పోలీస్‌ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవలసిన అవసరం లేదనే తిరుగులేని హక్కును ఈ చట్టం రద్దు చేస్తున్నది. ఇకముందు యునైటెడ్ కింగ్‌డమ్ పౌరులుగా నమోదు చెయ్యడమనేది, కొన్ని పరీక్షల తరువాత దేశవ్యవహారాలమంత్రి నిర్ణయించేదిగా వుంటుంది. అభ్యర్థి సత్ప్రవర్తన, శీలం, ఇంగ్లీష్ భాష బాగా తెలిసి వుండడం వంటి ప్రాతిపదికన యీ సౌకర్యం నిర్ణయ మవుతుంది.

అయితే ఇప్పటికే బ్రిటన్‌లో స్థిరపడిన కామన్‌వెల్త్ పౌరులకు— యునైటెడ్ కింగ్‌డమ్ పౌరులుగా నమోదు చేయించుకునే హక్కు ఇకముందు కూడా ఉంటుంది.

బ్రిటన్‌లో నివాస మేర్పరుచుకునే విషయంలో తమకు జరిగే అన్యాయాలపై లేదా తమకు విరుద్ధంగా జరిగే నిర్ణయాలపై అప్పీలు చేసుకునే హక్కునిస్తున్నది, ఈ చట్టం కామన్‌వెల్త్ పౌరులకు. అప్పీలు న్యాయస్థానం ఇచ్చే నిర్ణయాన్ని దేశ వ్యవహారాల మంత్రి పాటించి తీరాలి.

క్లుప్తంగా చెప్పాలంటే—వలస ఆడుపు నిబంధనలు ఇప్పుడు వర్తించనట్టి పౌరులలో ఎవరికీ యీ చట్టం వల్ల ఎటువంటి ఇబ్బంది రాబోదు. వాస్తవానికి ఇప్పుడు వలస నిబంధనలు వర్తించే కొంతమందికి వాటి నుంచి విముక్తి లభించుతుంది.

[illegible]కే వర్తిం[illegible]

ఇంతకుముందు అమలులో ఉండిన ఎలియన్స్ అండ్ కామన్‌వెల్త్ ఇమిగ్రేషన్ చట్టాలు సృష్టించిన ద్వంద్వ, తాత్కాలిక సౌకర్యాలకు బదులు శాశ్వతమయిన ఒకే ఒక పద్ధతిని ఈ చట్టం సృష్టించుతున్నది.

బ్రిటన్‌లో సామాజిక సంబంధాలను మెరుగుపరచడం తన లక్ష్యమని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో యిందుకు సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ రెజినాల్డ్ మాడ్లింగ్ ఉద్ఘాటించారు.

ధరల స్థిరీకరణకు జనసంఘం ఆందోళన

గుంటూరు మహిళా కార్యకర్తలు ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబర్ 9: బియ్యం, కాయధాన్యాలు, నూనెలు మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అదుపు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ 400 మంది జనసంఘం మహిళా కార్యకర్తలు నిన్న ఇక్కడ కలెక్టర్ శ్రీ కె. జయభారత్ రెడ్డికి మహజరు సమర్పించారు. భారతీయ జనసంఘం కేంద్ర సమితి ఆదేశానుసారం పట్టణ జనసంఘం గత 4 రోజులుగా అధిక ధరలకు వ్యతిరేకంగా సభలు జరిపి లంచ్‌లో ఈ చేస్తున్నది.

ఆహార ధాన్యాల ధరలు స్థిరీకరించాలని మేలు రకం బియ్యం కిలో 85 పైసలకు విక్రయం జరిగేటట్లు చూడాలని, ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు యివ్వాలని నినాదాలు చేస్తూ జనసంఘం మహిళా కార్యకర్తలు కలెక్టర్ కచేరి వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీమతి గార్లపాటి అనసూయ రాష్ట్ర జనసంఘం మహిళా విభాగ్ కన్వీనర్ శ్రీమతి జూపూడి హైమవతి పట్టణ విభాగ్ కన్వీనర్ శ్రీమతి కర్ల పూడి సుశీల ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర జనసంఘం అధ్యక్షులు శ్రీ డి. సూర్యప్రకాశ రెడ్డి ఎం. ఎల్. సి. కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ, ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోతున్నందుకు ఆందోళన వ్యక్తం చేశారు. ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైనదని ఆయన విమర్శించారు. దారిద్ర్యం నిర్మూలించి, సోషలిజం స్థాపిస్తానని శ్రీమతి ఇందిరాగాంధి వాగ్దానం చేసి ఆరు నెలలు గడవక ముందే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోయాయని అదేవిధంగా రు. 70 కోట్ల మేరకు నష్టాలు విధించి సామాన్య మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని తెబ్బ తీశారని శ్రీ రెడ్డి ఆరోపించారు. అనంతరం మహిళా కార్యకర్తలు కలెక్టర్‌కు మహజరు సమర్పించారు. మహజర్‌లోని అంశాలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి వాటిని అమలుపరచడానికు కృషి చేయగలమని కలెక్టర్ వాగ్దానం చేశారు.

రాజ్యాంగం 1, 4 17 సవరణలు చెల్లవనే రిట్ పిటిషన్

ఎందుకు దాఖలు చేసుకోకూడదు అని కేంద్రానికీ, ఢిల్లీ ప్రభుత్వానికీ సుప్రీంకోర్టు సంజాయిషినోటీస్

న్యూఢిల్లీ, నవంబరు 9: రాజ్యాంగం మొదటి, నాల్గవ, పదునేడవ సవరణలు చెల్లవని సవాలు చేస్తూ, మొత్తం వ్యవహారాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పెట్టుకొన్న బడిన రిట్ పిటీషన్‌ను సుప్రీంకోర్టులో ఎందుకు విచారణకు ప్రవేశపెట్టుకొనరాదో కారణం తెలుపవలసిందిగా నిన్న ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షత వహించిన సుప్రీం కోర్టు కాన్‌స్టిట్యూషన్ బెంచ్ (రాజ్యాంగ ధర్మాసనం)కేంద్రానికీ (యూనియన్ ఆఫ్ ఇండియా) ఢిల్లీ పాలన వ్యవస్థకు సంజాయిషీ నోటీసు జారీ చేసింది. రాజ్యాంగంలోని 31—ఎ, 31—బి అధికరణాల ప్రకారం రాజ్యాంగ బద్ధం చేయబడిన ఢిల్లీ భూకమతాల(గరిష్ట పరిమితి)చట్టం 1960 ద్వారా తమ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనటం జరిగిందని ఈ చట్టం రాజ్యాంగంలోని మూడవ భాగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులకు భంగకరమని పిటీషనర్లు శ్రీ ఎస్. సింగ్, మరొకరు తమ రిట్ పిటీషన్‌లో పేర్కొన్నారు.

గోలక్‌నాథ్ కేసులో పార్లమెంటుకు యీ కేసు తీర్పు యివ్వబడిన లేదీ తరువాత అనగా 1967 ఫిబ్రవరి తరువాత ప్రాథమిక హక్కులను, సవరించే అధికారం పుండదు అని సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు పై యీ చట్టం క్రమబద్ధత ఆధారపడివున్నది అని పిటీషనర్లు పేర్కొన్నారు.

గోలక్‌నాథ్ కేసు తీర్పు ఫలితంగా ప్రాథమిక హక్కులకు భంగకరం అయినట్టిటికి 31—ఎ, 31—బి అధికరణాల ప్రకారంగా నీలు కట్టబడిన రాజ్యాంగం మొదటి సవరణ రద్దుతో అట్లాకు చెందిన 9 వ షెడ్యూలులు పవిత్రతం మేన రాజ్యాంగం 4 వ 17వ సవరణలు, క్రమబద్ధం అయినవి.

దీనికి కారణం గోలక్‌నాథ్ కేసు తీర్పులో సుప్రీం కోర్టు తర్వాత వచ్చే అటువంటి చట్టాలు చెల్లవు అనే సూత్రాన్ని అనుసరించి అని, పిటీషనర్లు పేర్కొన్నారు. ఈ సూత్రం ఏకైకదే కాదని, పునఃపరిశీలించవలసిన ఆవశ్యకత వున్నదని పిటీషనర్లు వాదించారు.

గోలక్‌నాథ్ కేసు తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిన విషయాలనుపరిశీలించి, 13(2) వ అధికరణం ప్రాథమిక హక్కుల సవరణను నిషేధిస్తున్నది. ప్రాథమిక హక్కుల విషయంలో దోషం చేసుకొనే అధికారం పార్లమెంటుకు లేదు. రాజ్యాంగం ఏర్పడినది మొదలు అటువంటి అధికారం పార్లమెంటుకు లేదు అని దాని అర్థం, అటువంటి అధికారం తాము తీర్పు యిచ్చిన వేదికి తరిమిలా పార్లమెంటు అటువంటి అధికారాన్ని వినియోగించకూడదు అని సుప్రీం కోర్టు గోలక్‌నాథ్ కేసు తీర్పులు

ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ

కాకినాడలో మంత్రి శ్రీ రామస్వామి వివరణ

కాకినాడ, నవంబరు 9 : రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా కార్యకర్తలు ప్రజలపట్ల సానుభూతితో వ్యవహరించాలని పంచాయితీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో ప్రసంగిస్తు పేర్కొన్నారు.

కాంగ్రెసు పార్టీవంటి పెద్ద సంస్థలో వ్యక్తులమధ్య విభేదాలు ఉండడం సహజమని శ్రీ రామస్వామి అన్నారు.

పార్టీ సిద్ధాంతాలు సర్వని వారు పార్టీ విడిచి వెడడం మంచిదని అన్నారు.

అనుకోని అభ్యర్థికి కాంగ్రెసు పార్టీ టికెట్ లభించక పోతే సభ్యులు పార్టీ నిర్ణయాలను వ్యతిరేకించరాదన్నారు. దేశం అభివృద్ధి చెందడానికి కాంగ్రెసు పార్టీ మరింత బలపడాలన్నారు.

బంగ్లాదేశ్‌సమస్య విషయం ప్రస్తావిస్తూ ఆ సంఘటనలకు మనకు సంబంధంలేకపోయినా ప్రభిభారతీయులు క్రమపడతున్నారు. ఎన్నికలు లక్ష్యక వచ్చే ఫిబ్రవరిలో జరిగి తీరుతాయన్నారు. దేశభద్రతకోసం ప్రతివారు కొంత అప్పిని త్యాగం చేయాలన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉప్పల సత్యనారాయణమూర్తి ఎం.ఎల్.సి అధ్యక్షత వహించారు.

సమైక్యతతో వ్యవహరించాలని శ్రీ కోనిడి లింగరాజు చెప్పారు,

రానున్న ఎన్నికలలో యువకులకు రైతులకు ప్రాతినిధ్యం యివ్వాలని శ్రీ నూకల రాధ చెప్పారు.

జిల్లా కాంగ్రెసులోనున్న ఎదురుగ్రుంటున్న సమస్యలను వివరించారు. బియ్యం ధరల పెరుగుదల పట్ల అయన వివరం వివరించారు.

సోషలిస్టు ఫోరంకు నెల్లూరుజిల్లా ప్రతినిధులు

నెల్లూరు, నవంబరు 9 : విజయవాడలో 10, 11 తేదీలలో జరుగు గాంధేయ సోషలిస్టు సోరం రాష్ట్ర మహాసభలకు నెల్లూరు జిల్లా నుండి శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి నాయకత్వాన మహిళా ప్రతినిధులతో సహా 75 మంది ఈ రోజు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్లారు.

బంగ్లా సమస్యపై భారత్ వైఖరిపట్ల ఫ్రాన్స్ సదభిప్రాయం

పారిస్, నవంబరు 9 : బంగ్లాదేశ్ సమస్యకు గురిఅవుతున్న ప్రజలకు ఆమోదయోగ్యమైన విధంగా ఆ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం కనుగొనాలని ఫ్రెంచ్ విప్లవ సూచించింది.

ఫ్రెంచి అధ్యక్షుడు పాంపిడో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం విప్లవ విందులో చెప్పి నిజ్జస్తి చేశారు.

తూర్పుబెంగాల్ సంక్షోభ స్వరూపం రాజకీయమైనదని, అందువల్ల దానికి రాజకీయ పరిష్కారం కనుగొనాలని పాంపిడో అన్నారు. లేనిపక్షంలో ఊహించజాలని విపత్కర పరిణామాలను భారత ఉపఖండం గురికాగలదని ఆయన అన్నారు.

మొన్నటిరాత్రి యిక్కడకు వచ్చిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షుడు పాంపిడోతోను, ప్రధాని జాక్వస్ బాబన్ డెల్మాస్‌తోను విడివిడిగా చర్చలు జరిపారు. అత్యంత మైత్రిపూర్వకమైన, అవగాహన పూరితమైన వాతావరణంలో ఈ చర్చలు జరిగినవని అధికారవర్గాలవారన్నారు.

నిన్న విందు అనంతరం శ్రీమతి గాంధి పాంపిడోలు 75 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

రాజకీయ సమస్యలను, ఆయా ప్రజల ఆమోదానికి అనుగుణంగా రాజకీయంగా పరిష్కరించాలని ఎరీస్ భవనంలో జరిగిన విందు సమావేశంలో ఫ్రెంచి అధ్యక్షుడు పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి ఫ్రెంచి ప్రధాని బాబన్ డిల్మాస్‌తో తొలివిడత గంటసేపు చర్చలు జరిపిన అనంతరం ఎలీస్ భవనానికివచ్చారు. ఆమె నేడు మళ్లీ ఫ్రెంచి ప్రధానిని కలుసుకుంటారు.

విందు సమావేశంలో ఫ్రెంచి అధ్యక్షుని ప్రసంగానికి శ్రీమతి గాంధి సమాధానం చెబుతూ, బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారంకుదుర్చుకోవాలని విజ్ఞప్తిచేసి భారత భద్రత, సుస్థిరతలకు ఏర్పడిన ప్రమాదాన్ని గురించి వివరించారు. మొత్తం ఈ ప్రాంతం అంతటా శాంతికి ప్రమాదం ఏర్పడినట్లు తాము భావిస్తున్నామని, తూర్పు బెంగాల్ ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రతినిధులకు ఆమోదయోగ్యమైన విధంగా రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని ఆమె అన్నారు.

శ్రీమతిగాంధి ఇక్కడ జరిగిన చర్చల సందర్భంలో, తాను ఇంతవరకు పర్యటించిన దేశాలలో కంటే బంగ్లాదేశ్ సమస్య పట్ల భారత వైఖరికి సన్నిహితమైన వైఖరి ఈ దేశంలో అధికంగా కానవచ్చినట్టు అవగాహన చేసుకొన్నారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

భారత్‌లోనే కాక మొత్తం ప్రాంతంలో శాంతి సాధన దృష్ట్యా తూర్పు బెంగాల్ పరిస్థితి ప్రభావాలను గురించి ప్రధానంగా ఇక్కడ చర్చలు జరిగాయి.

శ్రీమతిగాంధి కోకోడిల్లా (సిటీహాల్) లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తమ సరిహద్దులలో ఎదుర్కొంటున్న పరిస్థితి నేడు తాము నేడు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ తాత్కాలికమైనవని అన్నారు. అత్యంత ప్రాచీనమైన పది, సంప్రదాయ సిద్ధమైన తమ దేశం తమ ప్రాచీనవిలువలకు హానికలుగకుండాసాంకేతిక,శాస్త్రీయపద్ధతులప్రయోజనాలనుపొంది, ప్రజాస్వామ్యపద్ధతులలో ఏ విధంగా ఆధునికదేశంగా మారగలదన్నదే తమ ప్రధానసమస్యలని శ్రీమతి గాంధి అన్నారు. మిగతా సమస్యలన్నీ చిన్నవని, తనప్రజలపట్ల పెంచుకొనటం సక్రమం కాదు, అని పిటీషనర్లో వాదించారు.

ఈ వాదనలు ఆధారంగా ఢిల్లీ భూకమతాల (గరిష్ట పరిమితి) చట్టం 1960 రాజ్యాంగ విరుద్ధం అని చెప్పి కొట్టి వేయాలని వారు కోరారు.

ఫజిల్కాకు ఎదురుగా పాక్ సేన మోహరింపు

అగ్రస్థావరం వద్ద కందకాలు, పిల్‌బాక్స్‌లఏర్పాటు

పశ్చిమ సరిహద్దునుంచి, నవంబర్ 9: పంజాబ్‌లోని భాలత్ — పాకిస్తాన



శ్రీశైలంలో రాఘవాపురం ద్యానమందిరానికి ఈనెల 5వ తేదీన ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, దేవాదాయ మంత్రి రాఘవేంగరాజు, మాజీ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, వారి సతీమణి ఉన్నారు.

ఉక్కు దుర్వినియోగంపై సి. బి. ఐ. దర్యాప్తు

— ప్రభుత్వం నిర్ణయం

బంగ్లా సమస్యకు శాంతియుతపరిష్కారం

ఎడ్వర్డ్ హీత్, మార్షల్ టిటోల ఏకాభిప్రాయం

లండన్, నవంబర్ 9: తూర్పు బెంగాల్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కనుగొనడానికి కృషి జరగాలని తాను, బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్‌లు అంగీకారానికి వచ్చినట్లు యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నిన్న పేర్కొన్నారు.

బ్రిటన్‌లో రెండు రోజుల పర్యటనలనంతరం స్వదేశానికి వెళ్లే ముందు శ్రీ టిటో విలేకరులతో మాట్లాడుతూ, ప్రధానమైన అంతర్జాతీయ సమస్యల పై తాము చర్చలు జరిపామని, ఈ సమస్యల పరిష్కారం విషయంలో ఉభయులవైఖరిలో సామ్యత గోచరించినదని అన్నారు.

తూర్పు బెంగాల్ సంక్షోభం పై ఉభయ పక్షాలు కూడా, ఆ ప్రాంతంలో పరిస్థితిపట్ల ఆందోళన వ్యక్తం చేసినారని వివాదం శాంతియుత పరిష్కారానికి కృషి జరగాలనివాంఛించిన వని ఆయన అన్నారు.

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు నిక్సన్‌తో తాను రెండుసార్లు జరిపిన సమావేశాలు తనకు సంతృప్తి కలిగించినవని కూడా ఆయన అన్నారు.

పారిస్, నవంబరు 9: ఫ్రాన్స్‌నుంచి ఏలాంటి హామీలను పొందడానికి తాము రాలేదనీ, పరస్పరం అభిప్రాయాలను తెలియపరచుకొనడమే తమ రాక ఉద్దేశమనీ ప్రధాని శ్రీమతి గాంధి నిన్నటిరోజు పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

న్యూఢిల్లీ, నవంబరు 9 : విద్యుదుత్పాదనకు సరఫరాచేసిన ఉక్కు బహిరంగ విపణిలో విక్రయించడానికి రావడాన్ని నిరోధించడానికి కేంద్ర నేరపరిశోధనా సంస్థ (సి.బి.ఐ.) సేవలను వినియోగించుకొనిదుం జరగనున్నది.

పారిశ్రామిక, తదితర అవసరాలకు చాలినంతగా ఉక్కు దేశంలో లభ్యం కావడంలేదు. అక్రమమార్గాన విపణిలో ఉక్కు విక్రయం నిరోధానికి ప్రభుత్వం కైకొంటున్న అనేక చర్యలలో యిది ఒకటని అధికారికవర్గం ఒక సమీక్షలో పేర్కొనబడినది.

ఉక్కును, అది కేటాయించబడిన దానికి భిన్నమైన అవసరానికి ఉపయోగిస్తే ఇనుము ఉక్కు కంట్రోలు చర్యలను ఉల్లంఘించినట్లవుతుంది. అత్యవసర వస్తువుల శాసనం క్రింద శిక్షార్హమవుతుంది.

కార్మిక సంబంధమైన చిక్కులు, ప్రతిష్టంభనవల్ల ఏర్పడిన ఉక్కుకొరత ఈ ఏడాది ప్రధానార్థంలో పారిశ్రామికాభివృద్ధి నిరోధించడానికి ప్రధానకారణాలలో ఒకటి.

గుంటూరులో విద్యార్థుల రిలే నిరాహార దీక్షలు

గుంటూరు, నవంబరు 9 : కళాశాలలో విద్యాబోధన తెలుగు, ఇంగ్లీషులలో జరగాలని కోరుతూ స్థానిక కళాశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు నిన్న 8వ రోజు కూడా సమ్మె కొనసాగించారు. హిందూ కళాశాల విద్యార్థులు శ్రీ డి. సి. చాట్. కళాధరరావు, శ్రీ నిరాలా. రామకోటేశ్వరరావు కళాశాల యూనియన్ ఎన్నికలు వెంటనే జరపాలని నిన్న నిరాహార దీక్ష జరిపారు. నేటినుండి అన్ని కళాశాలలోనూ రిలే నిరాహారదీక్ష జరుగుతుంది.

శాసనసభ్యులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ శివన్నారాయణ అంకమ్మరావులు నిన్నటిరోజు ప్రసంగించగా, 8రోజులనుండి జరుగుతున్న విద్యార్థుల సమ్మె వెంటనే పరిష్కరించడానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి - వెంటనే మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను సమావేశపరచి సమ్మె ముగిసేటట్లుగా చూడాలని లేనిచో విద్యార్థుల తల్లిదండ్రులు నష్టాలు లుగురికావలసివస్తుందనివారు హెచ్చరించారు.

చైనా, అమెరికాలచే పాకిస్తానుకు పరాభవం

బి. బి. సి. వ్యాఖ్య: బంగ్లాదేశ్ పట్ల పెకింగ్ వైఖరిలో మార్పు వచ్చినట్లు వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 9 : పాకిస్తాన్ అంతర్గత ఘర్షణల్ని బహిరంగంగా మంచుకొనడాన్ని పెకింగ్‌నుంచి పాకిస్తాన్ ఉన్నతాధికార ప్రతినిధివర్గం వెళ్లిపోవలసి వచ్చిందని నిన్న రాత్రి బి. బి. సి. ప్రసారం చేసింది.

దీనిని, పాకిస్తానుకు అయుధాల సరఫరాను నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు నిర్ణయించినట్లు వచ్చిన వార్తలను బి. బి. సి. ఉదహరిస్తూ, పాకిస్తాన్ లోపల పెద్ద పేల్చులు తిన్నదని పేర్కొన్నది.

బంగ్లాదేశ్ పట్ల చైనా వైఖరిలో మార్పు వచ్చిందని కూడా ఈ వ్యాఖ్యలో పేర్కొన్నారు. తూర్పుబెంగాలు సమస్య తీవ్రంగా వచ్చిందని పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమనీ, దీనిని పరిష్కరించుకోవలసి పాకిస్తాన్ ప్రజలే పరిష్కరించుకోవలసి ఉన్నదనీ చైనా తాత్కాలిక విదేశాంగ మంత్రి లియాంగ్ యోంగ్ చేసిన ప్రకటనలో కొత్త వైఖరి స్పష్టం అవుతున్నదని బి. బి. సి. పేర్కొన్నది.

పాకిస్తాన్ సాయుధబలగాలవారన్ని, సమస్యను పరిష్కరించి తిరిగిరావలసిందిగా చైనా గట్టిగా చెప్పినదనీ, కాని పాకిస్తాన్ ప్రజలు చేసుకున్న ఎలాంటి పరిష్కారమైనా చైనాకు ఆమోదయోగ్యమవుతుందని భావించు వలసివస్తుందనీ ఈ వ్యాఖ్యలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గాన్ని స్వీకరించిన దేశం ఒక్క చైనాయే అన్న విషయం కూడా పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారమనీ, దీనిని ప్రస్తావించడం ఈ వ్యాఖ్యలో తెలియజేస్తుంది.

రైతులకు సహాయంచేసిన ప్రతిపైసా సద్వినియోగమయ్యేట్లు చూడాలి

దుర్భిక్ష సందర్భంగా కార్యక్రమాలపై కలెక్టర్లకు ఆదేశం : రెవిన్యూమంత్రి శ్రీ అచ్యుతరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 9 : దుర్భిక్ష నివారణకు నిరాశాలుగాను అప్పులుగాను ప్రభుత్వము రైతులకు ఇచ్చే ప్రతిపైసా సద్వినియోగం అయ్యే విధంగా చూడవలసిందిగా కలెక్టర్‌లకు ఆదేశం ఇవ్వబడిందని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ అచ్యుతరెడ్డి గత అక్టోబరు 30న కారు ప్రమాదంలో దెబ్బలు తగిలి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ముఖంపై తగిలిన గాయాలు అన్ని. నొప్పులు కానడానికి కొంత కాలం విశ్రాంతి అవసరమని వైద్యులు చెప్పినందున వారు ప్రక్క పైననే ఉంటున్నారు.

శ్రీ అచ్యుతరెడ్డి నిన్నటి నుండి తమ అధికార పత్రాలు చూడడం మొదలు పెట్టారు. నేడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గదిలోనే పత్రికా విలేకరులను కలుసుకున్నారు. మంత్రులు సంచారం చెల్లినవుడు తిరిగి వచ్చాక ప్రజల తాలూకు సమస్య పరిష్కారానికి ఆయా శాఖలకు మంత్రులకు ఆయా విషయాలు గుర్తు వ్రాసి చర్య తీసుకునే పద్ధతి ఉపయోగకరంగా ఉండగలదన్నారు.

తాము రెవిన్యూ శాఖను స్వీకరించిన తరువాత నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, నల్లగొండ చూచి దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు పర్యవేక్షించామని అధికారులు కూడా శ్రద్ధగా పని చేస్తున్నారని, ఇంకా చురుకుగా పనిచేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

కేంద్రం ఇచ్చిన 18నర కోట్ల రూపాయలలో నాలుగు కోట్ల రూపాయలు తక్కావీ ఋణాల కింద, నాలుగున్నర కోట్లు ఎరువులు కింద, పదిన్నర కోట్లు పరిహార కార్యక్రమాలకు వినియోగించామన్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్ ప్రాజెక్టు మరమ్మతు కార్యక్రమం ప్రారంభమైనదని, రైతులు అభివృద్ధి రుసుము చెల్లించడానికి సిద్ధమైనారని రెవిన్యూ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి చెప్పారు.

నిజాంసాగర్ జలాశయంలో 25 శతకోటి ఘనపు అడుగుల నీరు పట్టడానికి నిర్మాణం అయిందని ఆయన అన్నారు.

అది మేటవేసుకుపోయి 11 శతకోటి ఘనపు అడుగుల నీరుమాత్రం అందులో ఉంటోంది. చెరకు పంటకూడా తగ్గింది. చక్కెర మిల్లులో ఒక యంత్రం మూసివేసే స్థితి కూడా వచ్చింది. రైతులు ప్రాజెక్టు మరమ్మతు కావాలని ఎన్నాళ్లనుండో కోరుతున్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మతు పనులకు మూడుకోట్ల రూపాయలు అంచనా వేశారు. మూడు సంవత్సరాలు ఈ పని పడుతుంది అని శ్రీ అచ్యుతరెడ్డి అన్నారు.

తూములు తలుపుల ఎత్తు నాలుగున్నర అడుగులు పెంచితే జలాశయంలో నీరు 18 శతకోటి ఘనపు అడుగుల వరకు పెరుగుతుందని ఇంజనీరులు చెప్పారన్నారు.

దుర్భిక్ష నిధులనుండి ఈ సంవత్సరం మార్చిలోపల 50 లక్షల రూపాయలు వెచ్చించబోతున్నాము. అవసరమైతే ఇతర నిధులను కూడా కేటాయిస్తామని అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు ఇతర అనధికారులు రైతులు కూడా ఈ కార్యక్రమంలో ప్రభుత్వానికి సర్వవిధాల తోడ్పడ నిశ్చయంగా ఉన్నారన్నారు.

తాము కారు ప్రమాదంలో దైవవశాత్తు తప్పించుకొని బయటపడినందుకు స్వయంగా వచ్చి కుశలప్రశ్న చేసిన వారికి ఉత్తరాలద్వారాను తలతుల ద్వారాను సానుభూతి వెల్లడించిన వారికి తాము అత్యంత ధన్యవాదాలు తెలుపుతున్నామని రెవిన్యూ మంత్రి శ్రీ కె. అచ్యుతరెడ్డి నేడొక ప్రటనలో పేర్కొన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో వారి టెలిఫోను నెం. 51775 గా తెలియజేశారు.

రాజధాని వార్తలు

హైదరాబాద్, నవంబరు 9: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని ముక్రమ్‌జాహీ రోడ్డు హైదరాబాద్—1లో గృహకల్ప పైనుక నైపున వున్న హావుసింగ్ బోర్డు భవనంలోకి తరలించారు.

× × ×

జంటనగరాలలోని సినిమా హాలులో ఆవరణలో వుంచే స్టేట్లకుల మోటారు వాహనాలకు టోకెన్‌లు జారీ చేసే పద్ధతిని ప్రవేశ పెట్టాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్ నిర్ణయించవలసారు. కారుకు అర్ధ రూపాయి చెల్లించి, గేటు వద్ద టోకెన్‌ను ఇక నుంచి పొంద వలసి వుంటుంది. సినిమా హాలు ఆవరణలో వుంచే కార్లకు సంబంధించిన దొంగతనాలు హెచ్చినందున ఈ ఏర్పాటు జరిగింది.

* * *

యు. వి. గవర్నర్ డాక్టర్. బెజవాడ గోపాలరెడ్డి ఈ నెల 21న ఢిల్లీనుంచి విమానం మీద హైదరాబాద్‌కు వచ్చి రాజభవన్ అతిథి భవనంలో బస చేస్తారు. 23వ తేదీన ఢిల్లీ వెడతారు.

భారత్—సోవియట్ రక్షణ సంధిని బలపరుస్తూ నెల రోజులు జరిగే కార్యక్రమాలలో పాల్గొంటున్న ఉన్నత స్థాయి సోవియట్ ప్రతినిధి వరం హాస్కో—డిప్యూటీ మేయర్ మధాస్ ఫీ. ఎ. ఒరినిసా నాయకత్వాన ఈ నెల 10 సాయంకాలం హైదరాబాదు వస్తున్నది.

× × ×

తెలంగాణా పోటీ ప్రజాసమితి రాష్ట్ర సమావేశం డిశంబరు 4—5 తేదీలలో జరుగుతుందని అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు.

* * *

సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. నరసింహారెడ్డి, భూమి శిస్తును రద్దుచేస్తూ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేయవలసి వున్నదని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననాడే ఈ పని జరుగ వలసి వుందని ఒక ప్రకటన చేశారు.

* * *

సమాజవాది యువజన సభ జాతీయ సంఘం మొన్న—నిన్న ఇక్కడ సమావేశమైనవారణాసి, బొంబాయి, ఆంధ్ర, వెంకటేశ్వర, కేరళ విశ్వవిద్యాలయాల విద్యార్థుల కోరికలయిడ సానుభూతి వెల్లడిస్తూ తీర్మానించింది. డిశంబరు 1న విద్యార్థుల కోరికల సాధన దినోత్సవంగా విద్యార్థులు పరిగణించాలని జాతీయ సంఘం విజ్ఞప్తి చేస్తూ, కొన్ని చోట్ల జరిగిన అరెస్టులను గర్హించింది. డిశంబరు 5 ప్రత్యేక తెలంగాణా రాష్ట్రదినంగా కూడా పరిగణించాలని వారు కోరారు.

* * *

జమ్మికుంట ఆదర్శ కళాశాల పాలక వర్గం నిర్వహణకు అనుమతి సూచకంగా నిన్న దుకాణాలు మూసివేశారని తెలంగాణా అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ అరవింద పొరాట్కర్ ప్రకటించారు. కళాశాలలో అధ్యాపకులకు అరు మాసాలుగా జీతాలు పుట్టడం లేదని ఈ విషయంలో గత నెల విద్యార్థులు నిరాహార దీక్షలు కూడా జరిపారని ఆయన తెలిపారు.

భిలాయి కర్మాగారం ఉత్పత్తిశక్తి పెంపుదల

భిలాయి, నవంబరు 9: భిలాయి ఉక్కు కర్మాగార ఉత్పత్తి శాఖ మరింత విస్తరింపబడుతున్నది. వచ్చే ఏడాది రిపబ్లిక్ దినోత్సవం నాటికి యీ ఉక్కు కర్మాగారం ఉత్పాదకశక్తి 2.2 మిలియన్ టన్నుల మేరకు పెరిగే అవకాశాలున్నాయి.

ఈ కర్మాగారంలో 7వ కోక్ బొగ్గు కొలిమి పరుసను నవంబర్ 14న ప్రారంభిస్తారు. అదనపు ఉత్పత్తులు యీ విధంగా ప్రారంభింపబడతాయి.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా నిల్పివేతతో బాటు మరికొన్నిచర్యలు

సెనెటర్ కెనెడీసూచన: రాజకీయపరిష్కారసాధనను ప్రోత్సహించడానికి అమెరికా చొరవకై విజ్ఞప్తి

వాషింగ్టన్, నవంబరు 9: పాకిస్తాన్‌కు సరఫరా కానున్న సైనిక సామగ్రి రవాణాను నిల్పివేస్తూ అమెరికా ప్రభుత్వం కైకొన్న నిర్ణయం అనంతరం మరికొన్ని చర్యలు కూడా కైకొనవలసి ఉన్నదని సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడి నిన్న యిక్కడ చెప్పారు.

తూర్పుబెంగాల్ సమస్య కారణంగా ఏర్పడిన ఉద్రిక్తతను అంత మొందించడానికి మరికొన్ని చర్యలు కైకొనాలని ఆయన కోరారు.

ఘంటంగా వ్రాసుకు వచ్చిన ప్రసంగాన్ని సెనెట్‌లో చదువుతూ, తూర్పుబెంగాల్‌లో పరిస్థితికి సంబంధించిన వ్యవహారం చూసేందుకు ప్రత్యేక ప్రతినిధిని నియమించవలసిందని, పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌తోను ఆ ప్రాంతంలోని యితర నాయకులతోను సంప్రదించవలసిందని ఆయన అధ్యక్షుడు నిక్సన్‌కు విజ్ఞప్తి చేశారు.

అమెరికాకు, పాకిస్తాన్‌కు మధ్య దీర్ఘకాలంగా గల స్నేహం, దవుత్యరీత్యా, వస్తురూపకంగా పాకిస్తాన్‌కు అమెరికా చెప్పుకోదగ్గంతగా సమకూర్చిన మద్దతు దృష్ట్యా, ఇస్లామాబాద్‌కు బెంగాల్‌లోని సంక్షోభానికి మధ్య రాజకీయ పరిష్కార సాధనకు అవసరమైన తోరణములను ప్రోత్సహించడంలో నాయకత్వం వహించడానికి, కల్పోలితమయిన ఆ ప్రాంతంలో శాంతిని స్థాపించడానికి అమెరికాకుండత్వమైన అవకాశం కలదని ఆయన అన్నారు.

దేశద్రోహ నేరంపై ప్రస్తుతం వత్తిడు పాకిస్తాన్‌లో విచారణలో ఉన్న తూర్పు బెంగాల్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను అంతర్జాతీయ రెడ్ క్రాస్ అధికారులు వెంటనే కలుసుకునే ఏర్పాట్లు చేయడానికి తోడ్పడవలసిందని, ఆయన నిక్సన్ ప్రభుత్వాన్నికోరారు.

:o:

పెకింగ్‌లో "రెడ్ బుక్" అదృశ్యం

పెకింగ్, నవంబరు 9: చైనా భాషలో అధ్యక్షుడు మావోసేటుంగ్ సూక్తులు ఉండే రెడ్‌బుక్ అనే ఒక చిన్న గ్రంథం ప్రతులు గత వారం లోజులుగా పెకింగ్‌లో అభించడం లేదు.

ఈ గ్రంథం ప్రతులు 74 కోట్ల మేరకు ముద్రించబడినట్లు అధికారుల అంచనా. చైనాలోని పుస్తకాల దుకాణాలనుంచి ఈ పుస్తకం అదృశ్యం కావడంలో మావో వారసుడుగా చెప్పబడుతున్న ఉపాధ్యక్షుడు లిన్‌పియావో పరిస్థితిపై విదేశాలలో ఊహాగానాలు బయలుదేరాయి. లిన్‌పియావో ఆ గ్రంథాన్ని సంకలనం చేసి, పీఠిక వ్రాశారు.

హైదరాబాద్, నవంబరు 9 : పశ్చిమ పట్టణంలో భద్రయ్యపేటలో మొన్న అగ్నిప్రమాదం సంభవించి యిద్దరు వ్యక్తులు మరణించారని, 80 వేల రూపాయల ఆస్తి దగ్ధమైందని, నిన్న యిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

గ్రామ ప్రాంతాల్లో 500 జనాభాకు ప్రభుత్వ ఖర్చుతో మంచినీటి బావి

వీరవల్లి రక్షిత మంచినీటి సరఫరా ప్రారంభిస్తూ పంచాయతీరాజ్ మంత్రి తోట రామస్వామి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వీరవల్లి, నవంబరు 9 : ప్రతి 500 మంది జనాభా గల గ్రామ ప్రాంతాలలో ఒక్క బావి ప్రభుత్వ ఖర్చుతో త్రవ్వించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి నిన్న ఇక్కడ ప్రకటించారు.

రక్షిత నీటిసరఫరా పథకంకింద జీవితభీమా సంస్థ ప్రభుత్వానికి ఈ సంవత్సరం 1,25 లక్షల రూపాయలు అప్పు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం కూడా మరో 1,25 లక్షలు మంజూరు చేస్తుందని, కేంద్రప్రభుత్వం మాత్రం ఈ సంవత్సరం 1,50 లక్షల రూపాయలు రాష్ట్రానికి ఇచ్చిందని శ్రీ రామస్వామి తెలియజేశారు.

అయితే ఈ నాలుగు కోట్ల రూపాయలతో సమకూరే నీటిసరఫరా సౌకర్యం ముందుగా హరిజనులు, పేద ప్రజలు నివసించే వాడలలో ముందుగా నీటి కొళాయిల ద్వారా అందజేసి తరువాతనే ఇతరులకు అందజేయటం తటస్థిస్తుందని శ్రీ రామస్వామి స్పష్టం చేశారు.

మనం ఖర్చు చేయలేనంతగా అభించిన ఈ డబ్బు జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోటానికి అనేక పథకాలు చేపట్టవలసి ఉందని, వాటిని గురించి ప్రజలలో చర్చించటానికే తాము రాష్ట్రంలో సర్వత్రా పర్యటన జరుపుతున్నామన్నారు.

వీరవల్లి గ్రామములో 60 వేల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేసిన రక్షిత మంచినీటి పథకానికి శ్రీ తోట రామస్వామి ఈ సాయంత్రం ప్రారంభోత్సవము చేశారు. ఈ 60 వేల రూపాయలలో జిల్లాకలెక్టరు కట్టమ నివారణ నిధినుండి 30 వేల రూపాయలు మంజూరు చేశారని, మిగిలిన 30 వేల రూపాయలు గ్రామస్థులు స్వచ్ఛందంగా పన్ను రూపంలో పోగాణి ఎకరానికి 18 రూపాయలు, పొట్ట ఎకరానికి 11 రూపాయలు చొప్పున చెల్లించారు. ప్రస్తుతం 2600 మందే గ్రామస్థులున్న ఈ పథకం చివరకు 3500 మందికి వినియోగపడుతుంది.

ఈ ప్రారంభోత్సవ సభకు పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర పంచాయతీరాజ్ చేంబర్ అధ్యక్షులు శ్రీ అల్లూరి రామచంద్రరావు అధ్యక్షత వహించారు. తూర్పు గోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. పి. సత్యనారాయణరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. శ్రీ లంకా కనకయ్య స్వాగతం పలికి అతిథులను పరిచయం చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఎం. సాంబశివరావు అతిథులకు పుష్పమాలలు సమర్పించి మంత్రి శ్రీ రామస్వామికి స్వాగత పత్రం సమర్పించారు. నిన్నటివరకు పంచాయతీ సమితి సభ్యుడు శ్రీ అట్లూరి రామబ్రహ్మం మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. పంచాయతీ తరపున సమర్పించిన స్వాగత పత్రంలో ఎస్టిమేట్లలో మార్పు వల్ల గ్రామములో, హరిజన వాడలలోను, పైపులైను వేయటానికి, 1 అక్షా నుండి 1 అక్షా 40 వేల వరకు ఎస్టిమేటు పెరిగిందని గ్రామస్థులు వ్యవసాయ పన్ను ద్వారా 60 వేల రూపాయలు చెల్లించారని పంచాయతీ మరో 5 వేల రూపాయలు మంజూరు చేసిందని మొత్తం 50 వేల రూపాయలు ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌కు అమెరికావే సైనిక సామగ్రి సరఫరా నిలిపివేత

36 లక్షలడాలర్ల మేరకు లైసెన్సులు రద్దు చేసినట్లు అధికారప్రకటన అమెరికా, భారత్ సంబంధాలలో ఒక పెద్ద చిక్కు తొలగినట్లు వాషింగ్టన్ వర్గాల భావం

వాషింగ్టన్, నవంబరు 9 :

పాకిస్తాన్‌కు 36 లక్షల డాలర్ల విలువ గల ఆయుధ సామగ్రిని ఎగుమతి చేసే లైసెన్సులను అమెరికా ప్రభుత్వం రద్దు చేసిందని నిన్న ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది..

భారత్‌తో అమెరికాకు గల సంబంధాలలో ఉన్న పెద్ద చిక్కు చుట్టి నిక్సన్ ప్రభుత్వం తీసుకున్న పై చర్యవల్ల తొలగిపోయింది.

పాకీకు ఆయుధసామగ్రి సరఫరా నిలిపివేత ఉత్తర్వు నుంచి 160 వేల డాలర్ల విలువగల విడిభాగాలను మినహాయించారు. ఈ విడిభాగాల ఎగుమతి కార్యక్రమాన్ని అమెరికా కస్టమ్స్ శాఖ అధికారులు ఇవి వరకేపూర్తి చేశారు. ఈ సామగ్రి న్యూయార్క్ రేవులో ఉన్నది. తూర్పు తీర పోడ రేవు కార్మికుల సమ్మె ముగియగానే ఈ సామగ్రిని పోడలోకి ఎక్కించి పాకిస్తానుకు పంపుతారు.

అమెరికా సరఫరా చేసే సైనిక సామగ్రిని పాకిస్తాన్ తూర్పుబెంగాల్‌లో ఉపయోగించవచ్చునని భారత్ ఆందోళన చెందుతున్నది.

పాకిస్తాన్ ఆయుధ సరఫరాలను నిలిపివేయాలని గత యేడాదిలో నిక్సన్ ప్రభుత్వం నిర్ణయించినదని, కాని ప్రస్తుతం ఆమలులో వున్న ఎగుమతి లైసెన్సుల క్రింద ఆయుధ సామగ్రి పాక్‌కు సరఫరా చేయబడుతున్నట్లు తెలిసినదని, ఇప్పుడు ఈ లైసెన్సులను ప్రభుత్వం రద్దుచేసిందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి శ్రీ బ్రే చెప్పారు.

ఈ చర్యవల్ల ఇక నుంచి పాకిస్తాన్‌కు తమదేశం నుంచి ఆయుధాలు సరఫరా కావని తమదేశం తెలిపారు.

పెకింగ్ చర్చలు : భుట్టో సంతృప్తి

ఇస్లామాబాద్, నవంబర్ 9 : శ్రీ భుట్టో నాయకత్వాన పెకింగ్‌కు వెళ్లిన పాకిస్తాన్ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడికి తిరిగివచ్చింది. తాము దుర్కార్యమణను ఎదుర్కొనడానికి పూర్తి సిద్ధంగా ఉన్నట్లు ఇక్కడికి తిరిగి రాగానే శ్రీ భుట్టో చెప్పారు. చైనా నాయకులతో జరిపిన చర్చలకు తాము పూర్తిగా సంతృప్తి చెందామన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ భుట్టో జవాబిస్తూ ప్రతినిధివర్గం నిర్దిష్టమైన ఫలితాలను సాధించినదన్నారు అని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది. ఈ ప్రధాన ప్రతినిధివర్గములో తమను చేర్చినందుకు ఆయన యాహ్యాఖాన్‌కు కృతజ్ఞత తెలిపారు.

ట్రయోన్సు రయోన్ నూలు గట్టిది, తళతళలాడేది, రంగు వెలవదు. తెరలకు, అనేక అంటి వస్తువుల అల్లికలకు యీ నూలు వనికి వస్తుంది. ప్రత్తికి, పిల్లలకు మెరుగు మృదుత్వ మిచ్చును. తివాచీలు, తర్గులు, ఉపుల్లకు సౌందర్యమిచ్చును.

75, 100, 120, 150, 300 వైజాలలో దొరకును.

వివరాలకు వ్రాయండి :
రయోన్ ట్రేడర్సు ప్రయివేట్ లిమిటెడ్
పోస్టుబాక్సు నం. 1736 61, శెంబుదాసు వీధి, మద్రాసు 1.
టెలిగ్రాం : CELYARN ఫోను : 30117 మరియు 20118
బ్రాంచీలు : పోస్టు బాక్సు 253 సేలం
బ్రాంచీలు : పోస్టు బాక్సు 154 మదురై
బ్రాంచీలు : పోస్టు బాక్సు 1372 కోయంబత్తూరు

సున్నితమైనవుని ఉన్నతమైన ఫాషన్
TRAYONS ట్రయోన్సు రయోన్ నూలు

NAS-201 TG

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల నొప్పితోబాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత !

సారిడన్ 'టాబ్' తయారీ



శస్త్ర చికిత్స లేకుండా విశ్రాంతి పొందగలరు

డా. రాయ్

బలహీనత మరియు అనేక విధములుగ సాధారణమైన మందులను తీసుకొనుటవలన బజ్జు వయసుగాక వినుగుచెందిన యెడల వెంటనే 20 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాతిగాంచిన డా. రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) సెక్సు స్పెషలిస్టు (గుప్తరోగముల స్పెషలిస్టు)నుసంప్రదించి తమ జీవితమును సుఖవంతం చేసుకొనుడు.

నరములయొక్క బలహీనత మందువల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడా బాగుచేయబడును. దీనివలన అతి త్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయం :
ఉదయం గం. 8—00 నుండి మ. 1—00
సాయంత్రం గం. 4—00 నుండి రా:9—30

రాయ్ మెడికల్ హాల్

BRANCH OFFICE :
మొదటి అంతస్తు,
గాంధినగర్,
(అలంకార్‌టాకీస్ ఎదుట),
విజయవాడ-3

HEAD OFFICE
మొదటి అంతస్తు,
పెయింట్ మేరీస్ రోడ్,
మనోహర్ టాకీస్ వద్ద,
సికిందరాబాద్ (ఎ. పి.)
ఫోన్ : 72184.

SCI
The Shipping Corporation Of India Ltd.
స్టీల్‌క్రెట్ హౌస్, దిన్‌సా వాచా రోడ్డు, బొంబాయి-20

టి.ఎస్.ఎస్. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'

మద్రాస్/నాగపట్నం/పినాంగ్/సింగపూర్

పై నౌక మద్రాస్ నుండి తేది 14—11—1971 మ. 3 గంటలకును, నాగపట్నము నుండి తేది 15—11—1971 నూనా ప్రయాణమగును.

నౌకలో యెక్కు ఏర్పాట్లు :
తేది 14—11—71 మద్రాసు వార్ఫ్ యందు ప్రారంభమగును.
తేది 14—11—71 ఉ॥ 9 గంటలనుండి బంక్, డెక్ & సెలూన్ ప్రయాణీకులు నౌకలో ఎక్కు ఏర్పాట్లు ప్రారంభమగును.

ఆ దినము మ. 12 గం. పైగా వచ్చినవారు వైద్య పరీక్షకు అన్యముగా వచ్చిన వారగుదురుగాన నౌకలో ఎక్కుటకు అనుమతింపబడరు.

సరుకుల తేది 12—11—71 మధ్యాహ్నం 12 గంటలలోగా చేరవేయవలెను. లేనియెడల సరుకులు రవాణాకు అంగీకరింపబడక పోవచ్చును.

పై నౌక మద్రాసునుండి తేది 14—11—71 మ. 3గం॥కు బయలుదేరును.
ఇతర వివరములకు ఏజెంట్లతో సంప్రదించగోరడమైనది.

ఏజెంట్లు :
మెస్సర్స్ కె.పి.వి. షేక్‌మహమ్మద్ రౌదర్ & కం. ప్రై. లి॥
41, తంగిచెట్ట వీధి, మద్రాసు-1.
ఫోన్ : 26756 (3 లైనులు) తంతి "SHIPINDIA"
పండగళ్ళకై, నాగపట్నం.
ఫోన్ : 272 తంతి : "SHIPINDIA"



ఒరిస్సాలో తుఫానుబాధితుల సహాయార్థం అమెరికా దేవుత్య వ్యవహార్త గాలిన్ ఎల్‌స్టెస్ క్రితం ఆదివారంనాడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్‌కు రు. 1 లక్ష 90 వేలకు చెక్కు సమర్పించారు. తుఫాను బాధితులకు అమెరికా ఇచ్చదలచిన ఆహారం, దుస్తుల్లు, మందు వాక్సిన్ల సహాయ కార్యక్రమం ఈ చెక్కు సమర్పణతో ప్రారంభమవుతుంది.

రైలు, పెట్రోల్ ట్రక్కు ఢీ

14 మంది జీవదహనం !

ఫిలిప్పీన్స్‌లో దుర్ఘటన

మనిలా, నవంబర్ 9: ఉత్తర ఫిలిప్పీన్స్‌లో మొన్న రాత్రి ఒక రైలుబండి ఒక పెట్రోలు టాంకర్‌ను ఢీకొన్న ఫలితంగా 14 మంది ఒడలు కాలి మృతి చెందారనీ, 8 మంది గాయపడ్డారనీ ఫిలిప్పీన్స్ వార్తా సంస్థ (పి. ఎన్. ఎన్.) నిన్న తెలియజేసింది.

పాంగసినాన్ రాష్ట్రంలో మనీలాకు 176 కిలోమీటర్ల దూరంలోవున్న ఒకరైల్వే క్రాసింగ్ వద్ద రైలు బండి పెట్రోలు టాంకర్‌ను ఢీకొనటంతో పెట్రోలు ట్రక్కులో మంటలు వ్యాపించినట్లు పి. ఎన్. ఎన్. తెలియచేసింది.

మంటలు అయిదు రైలు పెట్టెలకు వెంటనే వ్యాపించటం, కొందరు గుర్తు తెలియకుండా కాలిపోవటం జరిగింది.



పాక్ సైన్యంపై బంగ్లాదేశ్‌లో విముక్తి దళాల దాడుల ఉధృతి

అగర్తాలా, నవంబరు 9 బంగ్లాదేశ్ విముక్తి దళాలు తమ గెరిల్లా కార్యకలాపాలను వివిధ రంగాలలో తీవ్రతరం గావించినట్లు నరిపాద్దు ఆవలినుంచి అందుతున్న వార్తలలో తెలుస్తున్నది.

గొంది రోజుల క్రిందట, జెస్సూరు జిల్లాలో, ఇద్దరు పాకిస్తానీ సైనికులను, ఆరడజనుమంది రజాకార్లను, ఒక సంఘర్షణలో గెరిల్లాలు హతమార్చారు

కడచిన నెల 28 వ తేదీన పాకిస్తానీ విమానాలు హరినగర్ ప్రాంతంలో విముక్తి దళాలు సాగిస్తున్న చర్యలకు ప్రతీకారంగా బాంబుల వర్షం కురిపించాయి.

సత్‌కీరాకు 35 మైళ్ళ దక్షిణంగా ఉన్న హరినగర్ ప్రాంతంలో విముక్తియోధులు బాగా చోటుచేసుకొని నిలదొక్కుకొనటం జరిగింది. ఆ ప్రాంతంపై పాక్ విమానాలు ప్రతీకారంగా బాంబులు కురిపించాయి.

ఖుల్నాజిల్లాలో బోగ్గు చేరవేస్తున్న రైలు బండిని నవంబరు 2 న గెరిల్లాలు పట్టాలు తప్పి పడిపోయేట్లు చేశారు.

జెస్సూరు జిల్లాలో ప్రతి పోలీసుస్టేషను పైనా గెరిల్లాలు దాడిచేసి బాగా నష్టంకలిగే విధంగా పాడుచేశారు.

కొద్ది రోజుల క్రితం భూరుంగమారీ వద్ద ఒక రజాకార్ గస్తీ దళంలోని సభ్యులను చంపివేయటమో బందీలుగా పట్టుకోవడమో జరిగింది.

రాయ్‌గంజ్ ప్రాంతంలో టెలిఫోను లైన్‌లను నరవమ్మతు చేస్తున్న సైనిక బృందాన్ని గెరిల్లాలు చుట్టుముట్టి పలువురిని హతమార్చారు.

విముక్తి దళాలు, మోర్టార్‌లతోనూ ఆటోమేటిక్ ఆయుధాలతోను, దాడులు కొనసాగిస్తున్నారు. నవంబరు 3 న, అబుఖానా, బేనిగంజ్, భూరుంగమారీ ప్రాంతాలపై పైరకం ఆయుధాలతో కాల్పులు సాగిస్తూ దాడి చేశారు.

దీమ్నా ప్రాంతంలో, ఇద్దరు పాకిస్తానీ సైనికులు, అయిదుగురు రజాకార్లు ఒక సంఘర్షణలో చంపబడ్డారు

బారాఖాటా, నాగేశ్వర్, పాటేశ్వర్, దినాజపూర్ ప్రాంతాలలోని సైనిక దళాలపైన, గస్తీ సైనికులపైన, విముక్తిదళాలు దాడులు జరిపాయి.

గెరిల్లాలు ఉధృతంగా విమగుపుట్టేట్లు దాడులు సాగించటంతో, పాకిస్తానీ సైన్యంలో ధృతి తరుగుతున్నట్లు తెలుస్తున్నది.

ఒరిస్సా తుఫాను బాధితులకు కనీసం రు. 166 కోట్లు సహాయం

ఆవశ్యకమని రాష్ట్రప్రభుత్వం సూచన

భువనేశ్వర్, నవంబరు 9: ఒరిస్సాలో ఇటీవల సంభవించిన తుఫాను, ఉప్పెన, వరదల వలన బాధలకు గురిఅయిన ప్రజలకు ఉపశమనం చేకూర్చుటకు, కనీసం రు 166.35 కోట్లు అయినా కావలసి వుంటుందని, రాష్ట్ర అభివృద్ధి పక్ష సహాయ, పునరావాస కమిటీకి రాష్ట్ర ప్రభుత్వంవారు అందజేసిన ఒక పత్రంలో తెలుపుచేయబడింది.

ఈ కమిటీ, నిన్న యిక్కడ మరల సమావేశం జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన పైపత్రాన్ని పరిశీలించడం సభ్యులు దన్ని చదవగలిగేందుకు వీలుగా వచ్చే సమావేశానికి వాయిదా వేశారు. ఈ పత్రాన్ని రాష్ట్ర మంత్రివర్గం వెన్నెరాత్రి ఆమోదించింది

అయితే యీ రు. 166.35 కోట్లలో కేంద్ర నీటిపారుదల వంత్రి అంగీకరించినట్లుగా బ్రాహ్మణి, వైతరణి నదులపై కట్టటానికు తలపెట్టిన డమ్ముల వ్యయం చేర్చబడలేదు.

తూర్పు బెంగాల్‌లో తుఫాన్ వల్ల పెద్దనష్టంలేదని అధికార అంచనా

ఢక్కా, నవంబరు 9: తూర్పు బెంగాల్‌లో యిటీవల సంభవించిన తుఫాన్ మూలంగా తీవ్ర నష్టం జరుగ లేదు అని పాకిస్తాన్ సహాయాధికారి మహమ్మద్ అలీ అన్నారు. ఆయన తుఫాన్ పీడిత ప్రాంతాలను సందర్శించారు. ముందుగానే తుఫాన్ హెచ్చరికలు అందినందువల్ల, తగు జాగ్రత్తలు తీసుకున్నందువల్ల ప్రాణనష్టం ఏమీ జరుగలేదు అని ఆయన అన్నారు. కొన్ని వూరిండు రేకులయిండ్లు గట్టి దెబ్బ తిన్నాయి.

—:o:—

బ్రిటిష్ మాజీ ప్రధాని విన్స్‌టన్‌కు పిత్రనియోగం

పెర్త్, (పశ్చిమ ఆస్ట్రేలియా) నవంబరు 9· బ్రిటిషు మాజీ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ తండ్రి తమ 89 వ ఏట నేడిక్కడ గుండె పోటు వలన మృతి చెందారు.

బంధువులతో గడిపే నిమిత్తం యిక్కడకు ఆగస్టు 28 న వచ్చారు.

నవంబరు 12 విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం
కొలిపాటి విజయలక్ష్మి రాసిన "విధి విన్యాసాలు" నవల ఆధారంగా నిర్మించబడిన చిత్రం!

"నాకెందుకు భయం? ఎలావున్నా ఒకసారి చూస్తాను. మాట్లాడనీ. మౌనంగా వుండిపోనీ. నాపైపు చూడుకపోనీ - తాళి కట్టించుకున్నందుకు, ఆయనకి ప్రయోజకుడైన కొడుకుని కన్నందుకు, ఆయన భార్యనైయిలా బ్రతుకుతున్నందుకు ఒక్కసారి ఆయన్ని చూసే హక్కు నాకుంది!"

సత్యచిత్ర సమర్పణ
తాసిల్దారుగారి అమ్మాయి
శ్రీకృష్ణ దర్శకత్వం
కె.విష్ణువర్ధన్‌రావు
నిర్మాతలు
సత్యనారాయణ
సూర్యనారాయణ
సహకారం: లక్ష్మీ కంబైన్స్
ఎక్కువ పబ్లిసిటీ ఫిలిమ్
LAKSHMI

కాందిశీకులకు ఇతోధిక సహాయం ఆవశ్యకత

సమితి అధికారి ప్రిన్స్ సద్రుద్దీన్ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, నవంబరు 9 : గత ఆరు మాసాలలో భారతదేశానికి తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకుల ప్రవాహం పరిమాణం దృష్ట్యా ప్రపంచం ఇంతకు మునుపువిన్నదీ ఎరుగనంతటి దారుణమైన సమస్య అని ఐక్యరాజ్యసమితి తాలూకు కాందిశీకుల వ్యవహారాల హైకమిషనర్ ప్రిన్స్ సద్రుద్దీన్ నిన్న రాత్రి అన్నారు.

ఈ కాందిశీకుల సహాయార్థం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తిపై అంతర్జాతీయ సమాజం దాదాపు 20 కోట్ల డాలర్లు ఇచ్చిందనీ, ఇది గణనీయమైన మొత్తమే అయినప్పటికీ, కాందిశీకుల ప్రాతిపదిక అవసరాలు తీర్చడానికి ఇంకా చాలా సహాయం అవసరమవడంలో ఎలాంటి సందేహంలేదనీ కూడా ఆయన ఆకాశవాణిలో ప్రసంగిస్తూ అన్నారు.

కాందిశీకుల పోషణ భారాన్ని అధిక భాగం భారత ప్రభుత్వం భరిస్తోందని కూడా ఆయన అన్నారు. ఇంత బృహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు భారత ప్రభుత్వాన్ని ఆయన ప్రశంసించారు.

కాందిశీకుల సమస్యను, వారి అవసరాలను తాజాగా మదింపుజేసి, సమితిలోని దేశాలకు ప్రామాణికమైన నివేదిక అందజేసేందుకు తాము భారతదేశం వచ్చామని ఆయనతెల్పారు.

ప్రిన్స్ సద్రుద్దీన్ భారతదేశం తూర్పు ప్రాంతంలోని బంగ్లాదేశ్ కాందిశీకుల శిబిరాలను సందర్శించారు. కాందిశీకులను నమోదు చేసుకొనడానికి భారత ప్రభుత్వం అమలపరిస్తున్న పద్ధతులను ఆయన ప్రశంసించినట్లు తెలిసింది.

ఈ పద్ధతులు శిబిరాలను సందర్శించిన రెండు వేలమందికి పైగా విదేశీ ప్రముఖులకు, జర్నలిస్టులకు కూడా సంతృప్తి కలిగించాయి.

శిబిరాలను సందర్శించి వచ్చిన అనంతరం ప్రిన్స్ సద్రుద్దీన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కాందిశీకుల పునరావాసశాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, ఆరోగ్య మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌లను కలుసుకున్నారు.

శ్రీస్వరణ్‌సింగ్‌ను కలుసుకున్నప్పుడు కాందిశీకులకు వస్త్రాల నిమిత్తం ప్రిన్స్ సద్రుద్దీన్ 17న్నర లక్షల డాలర్లకు ఒక చెక్కును సమర్పించారు.

విదేశీ వ్యవహారాలశాఖ విధాన నిర్ణయ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. పి. ధార్‌ను, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ టి. విశ్వనాథన్‌ను, విదేశీ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. బెనర్జీని, ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి డా. ఐ. జి. పటేల్‌ను, కార్మిక, పునరావాసశాఖ కార్యదర్శి శ్రీ జి. ఎస్. కహ్లాన్‌ను కూడా ఆయన కలుసుకున్నారు.

లండన్ నుంచి ప్రధాన మంత్రి అమెరికాకు బయలు దేరినప్పుడు.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-2
Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 6667 • 6926